# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 213 | బుధవారం 30-7-2025 | పేజీలు : 12 | వెల-3




# ఖరీఫ్‌పై ఆశలు



2లో

వరుసగా నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలతో ఖరీఫ్ సాగుపై రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే వచ్చినా నెలరోజులపాటు వర్షాలు అడపాదడపా కూడా కురియకపోవడంతో ఈసారి కరువు తప్పదా అన్న అనుమానాలు కలిగాయి. నాలుగు రోజులపాటు కురిసిన వర్షాలతో జిల్లాలో వరినాట్లు ముమ్మరమయ్యాయి. ఎగువన వర్షాలు కురిసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా నీరు వచ్చి చేరుతుండడంతో త్వరలోనే ప్రాజెక్టు నీరు కూడా విడుదల చేసే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. వర్షపు నీరు, బావుల నీటితో నాట్లు వేసుకుంటే మరో దఫా మూడు నాలుగు రోజులపాటు ప్రస్తుతం కురిసిన మాదిరిగానే వర్షాలు వస్తే ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి విడుదల ప్రారంభిస్తారని భావిస్తున్నారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80 టీఎంసీలుకాగా ఈ నెల 27 వరకు కూడా కేవలం 25 టీఎంసీల నీరు మాత్రమే ప్రాజెక్టులో ఉంది. వరుసగా కురిసిన వర్షాల కారణంగా జూలై 28న 5 టీఎంసీల నీరు, జూలై 29న మరో 5 టీఎంసీల నీరు ప్రాజెక్టులోకి వచ్చింది. దీంతో ప్రస్తుతం జూలై 29 సాయంత్రానికి 36.464 టీఎంసీల నీరు ప్రాజెక్టులోకి చేరింది. ప్రాజెక్టులోకి 64,345 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో 30 ఉదయానికి ప్రాజెక్టు నీటిమట్టం 39-40 టీఎంసీలకు చేరే అవకాశం ఉంది. 50 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉంటే సాగు కోసం నీటి విడుదల ప్రారంభిస్తారు. గత సంవత్సరం 45 టీఎంసీల నీరు ఉన్నా విడుదల ప్రారంభించారు.మరో రెండు, మూడు రోజులు వర్షాలు కురిస్తే త్వరలోనే ప్రాజెక్టు నీటి విడుదల ప్రారంభమవుతుందని అంచనా వేస్తున్న రైతులు వరినాట్లను ముమ్మరం చేస్తున్నారు.



# కాంగ్రెస్‌లో పదవుల పండగ!

2లో

**వారంలోపే నామినేటెడ్ పోస్టుల భర్తీకి చాన్స్**
**గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు కూడా**
**మీనాక్షి, మహేశ్‌గౌడ్‌కు నివేదికలు**
**నియోజకవర్గానికి రెండు చొప్పున పేర్లు**
**నేడు సీఎంతో మీనాక్షి, మహేశ్ భేటీ**

హైదరాబాద్, జూలై 29 కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు చొప్పున పేర్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రతిపాదనలపైన బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయి చర్చించనున్నారు. ఇందులోనే పదవుల భర్తీకి సంబంధించి మరింత స్పష్టత రానుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి ఎంత త్వరగా ప్రతిపాదనలు పంపిస్తే.. అంత త్వరగా ఆమోదించి పంపుతానంటూ ఇటీవల టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీల్లో సీఎం రేవంత్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. జాబితా రూపకల్పనలో ఇన్‌చార్జి మంత్రులు అలసత్వం



2లో

**తల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం**

# గెలుపా జగన్

**తల్లిని, చెల్లిని కోర్టుకు లాగడం అనైతికం కాదా?**
**డబ్బే ముఖ్యమనుకునే నీవు ప్రజాజీవితానికి అర్హుడివా**
**'సరస్వతి' షేర్లలో జగన్ తీరుపై మంత్రి అనిత ఫైర్**

"ఎవరైనా ప్రత్యర్థులపై విజయం సాధిస్తే సంబరాలు చేసుకుంటారు. కానీ, జగన్ 'రివర్స్' అనే పదానికి బ్రాండ్ అంబాసిండర్. అందుకే సొంత తల్లి, చెల్లిపై విజయాన్ని కూడా గొప్పగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఇది కూడా ఓ గెలుపేనా జగన్?" అని హెూంమంత్రి అనిత ప్రశ్నించారు. సరస్వతి పవర్ షేర్ల బదిలీ వివాదంలో తల్లి, చెల్లిపై కేసులు వేసిన జగన్, నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో తనకు అనుకూలంగా వచ్చిన తీర్పుపై సోషల్ మీడియాలో గొప్పగా ప్రచారం చేసుకుంటుండటంపై అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు లాగి, నైతిక విలువలు లేకుండా వ్యవహరించిన జగన్





# అవకాశాల గని ఏపీ..
# మీకిదే ఆహ్వానం

**సింగపూర్ సీఈవోలతో సీఎం చంద్రబాబు**
**సుదీర్ఘ తీరం అభివృద్ధికి ముఖద్వారం**
**పోర్టులు, వాటి ఆధారిత పరిశ్రమలు, షిప్ బిల్డింగ్, టూరిజంలో అవకాశాలు**
**అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ**
**ఇందులో పెట్టుబడులు పెట్టండి**
**డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ బెస్ట్**
**గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సహా పలు ఐటీ కంపెనీలు వస్తున్నాయ్**
**లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ-మచిలీపట్నం-కృష్ణపట్నం**
**ప్రపంచ శ్రేణి రిఫైనరీ రానుంది: సీఎం**
**పారిశ్రామికవేత్తలతో రౌండ్‌టేబుల్ భేటీ**

2లో

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. సుదీర్ఘ తీరప్రాంతం పెట్టుబడులకు గమ్యస్థానమని, అభివృద్ధికి ముఖద్వారమని తెలిపారు. తీర ప్రాంతాన్ని ఆదాయార్జన వనరుగా మార్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మూడోరోజు మంగళవారం ఆయన పలు కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈవో)లతో సమావేశమయ్యారు. సింగపూర్ కంపెనీలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్‌ను కూడా సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట మంత్రులు లోకేశ్, పి.నారాయణ, టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు. సీఈవోలతో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై ఆయన చర్చించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో గ్లోబల్ భాగస్వాములుగా కలసి రావాలని కోరారు. ఏపీలో అన్ని అవకాశాలను పూర్తిగా

# ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



2లో

**ఆగస్టు 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వారం రోజుల పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**
**రాష్ట్రవ్యాప్తంగా 1,45,97,486 మంది రైస్ కార్డు లబ్ధిదారులు**
**కార్డులు ఉచితంగా పంపిణీ చేస్తామన్న మంత్రి నాదెండ్ల**

# చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష



2లో

**చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల దాడులు**
**ఇటీవలే ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి**
**నిన్న తిరుపతి శ్రీవారి మెట్టు మార్గం వద్ద ఏనుగుల సంచారం**

# షార్‌లో రాకెట్ ప్రయోగం



2లో

# అవకాశాల గని ఏపీ..మీకిదే ఆహ్వానం

వినియోగించుకోవాలని సూచించారు. అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా పోర్టుల నిర్మాణం, పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం వెంబడి ఆరు ఆపరేషనల్ పోర్టులు ఉన్నాయని చెప్పారు. మరో నాలుగు కొత్త పోర్టులు రానున్నాయని తెలిపారు. శ్రీసిటీకి దగ్గరలోనేఐదు పోర్టులు ఉన్నాయని అన్నారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డ్రైపోర్టు నిర్మాణంపైనా దృష్టి సారించామని చెప్పారు. ఇన్‌లాండ్ వాటర్‌వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టే ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. టూరిజానికి కూడా పెద్ద పీట వేస్తున్నామన్నారు. కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయని సీఈవోలు అభిప్రాయపడ్డారు.

**డేటా, ఐటీ కంపెనీలకు ఏపీ అనువు** డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ అనువుగా ఉంటుందని సీఎం సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన రౌంట్‌టేబుల్ భేటీలో అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని చెప్పారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సహా పలు ఐటీ కంపెనీలు విశాఖకు వస్తున్నాయని తెలిపారు. అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్‌వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టమ్‌లో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఆప్రాజెక్టు నుంచి ప్రయోజనాలు పొందడంతోపాటు పరిశోధనలు కూడా చేయొచ్చన్నారు.

**జురాంగ్ ఐలండ్‌లో మౌలిక వసతులపై ఆరా**

కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నాలను కలుపుతూ లాజిస్టిక్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. కృష్ణపట్నం సమీపాన ప్రపంచ శ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని తెలిపారు. జురాంగ్ ఐలండ్‌లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవి సందర్శనకు వచ్చిన ఈ బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాటీ స్వాగతం పలికారు. మొబిలిటీ మోడల్స్, లాజిస్టిక్స్, మౌలిక సదుపా యాలు, ముడిచమురు ప్రాసెసింగ్ ప్రక్రియ, ఇతర అత్యుత్తమ పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి సీఎం బృందానికి ఆయన వివరించారు.

మొత్తం 32 చదరపు కిలో మీటర్ల మేర సముద్రాన్ని పూడ్చి, భూభాగంగా మార్చి అంత ర్జాతీయ ప్రమాణాలతో పెట్రో కెమికల్ హబ్‌ను ఏర్పాటు చేశా మని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టామని వివరించారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్థాల నిర్వహణతో పాటు భద్రతా వ్యవస్థనూ ఏర్పాటు చేశామన్నారు.

## తల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం గెలుపా జగన్

ప్రజా జీవితానికి ఏ విధంగా అర్హుడని ప్రశ్నించారు. ఆర్థిక సంబంధాలు తప్ప మానవసంబంధాలు లేని వ్యక్తి నాయకుడు ఎలా అవుతారని నిలదీశారు. సొంత తల్లి, చెల్లిపై తాత్కాలికంగా పైచేయి సాధించడాన్ని కూడా గొప్ప విజయంగా ప్రచారం చేయించుకోవడం ద్వారా తన సైకో మనస్థత్వాన్ని చాటుకున్నారని విమర్శించారు. 2019 ఎన్నికల్లో గెలుపు కోసం తల్లి, చెల్లిని అడ్డం పెట్టుకుని, ఆ సమయంలో దానకర్ణుడిలా షేర్ల ను పంపకాలు చేసిన జగన్, వారి అవసరం తీరిపోగానే వెనక్కి లాక్కోవడం ఏమిటన్నారు.

**కుటుంబసభ్యులపైనే కుట్ర..** "వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే సరస్వతి పవర్‌లో విజయమ్మ షేర్ హోల్డర్‌గా ఉన్నారు. వైఎస్ హయాంలోనే పల్నాడులో సరస్వతి పవర్‌కు భూములు కేటాయించారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక లీజు పొడిగించుకున్నారు. అలాగే.. కృష్ణా నది నుంచి నిరంతరం నీటి సరఫరా ఉండేలా ఉత్తర్వులు ఇచ్చారు. 2019 ఎన్నికల ముందు ఫ్రాన్స్‌కు చెందిన వీఐసీఏటీ సంస్థ భారతీ సిమెంట్స్‌లో రూ.5 వేల కోట్లతో 51 శాతం షేర్లు కొనుగోలు చేసింది. మిగిలిన 49 శాతం షేర్లలో జగన్‌కు, షర్మిలకు వాటాలున్నాయి. అయితే, షర్మిలకు ఇవ్వాల్సిన వాటా కూడా జగన్ ఇవ్వలేదు. ఆ తర్వాత కుటుంబ ఆస్తులు పంచుకున్న క్రమంలో సరస్వతి పవర్‌లో జగన్ తల్లి విజయలక్ష్మికి 100 శాతం వాటా వచ్చింది. దీనికి బదులుగా జగన్‌కు బెంగళూరులో ఆస్తులు దక్కాయి. అయితే, మొత్తం సరస్వతి షేర్లు తానే దక్కించుకోవాలన్న ఉద్దేశంతో జగన్ సొంత కుటుంబ సభ్యులపైనే కుట్రకు తెరదీశారు" అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 25వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వారం రోజుల పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరగనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 1,45,97,486 మంది లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యుల ఆధ్వర్యంలో, జిల్లా స్థాయిలో మంత్రుల ఆధ్వర్యంలో, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో సభలు నిర్వహించి జరుగుతుందని మంత్రి వివరించారు.

**కేవైసీ పూర్తిలో దేశంలోనే ప్రథమ స్థానం** రేషన్ కార్డుల కేవైసీ (%ఖ్జ%) పూర్తి చేయడంలో ఆంధ్రప్రదేశ్ 96.05 శాతం మేర పూర్తి చేసి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని మంత్రి నాదెండ్ల మనోహర్ సంతోషం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలలోపు, 80 సంవత్సరాలు పైబడిన మొత్తం 11,47,132 మందికి కేవైసీ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**రేషన్ కార్డు మార్పులు, చేర్పులు** రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం 16,08,612 దరఖాస్తులు రాగా, వాటిలో 15,32,758 దరఖాస్తులను సానుకూలంగా పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు. కేవలం 4.72 శాతం దరఖాస్తులు మాత్రమే తిరస్కరించబడ్డాయని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా కొత్తగా 9,87,644 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, మొత్తం లబ్ధిదారుల సంఖ్య 4,29,79,897కు చేరుకుందని చెప్పారు. వీరిలో 2,68,23,200 మందికి కేంద్ర ప్రభుత్వం, 1,61,56,697 మందికి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ అందజేయనున్నట్లు తెలిపారు. దీంతో రాష్ట్రంలో రైస్ కార్డుల సంఖ్య 1,45,97,486కు చేరుకుందన్నారు.

**స్మార్ట్ కార్డుల ప్రత్యేకతలు** ప్రస్తుతం ఉన్న పాత రేషన్ కార్డుల విధానాన్ని డిజిటలైజ్ చేసి, భద్రత, జవాబుదారితనం, పారదర్శకతతో కూడిన డెబిట్, క్రెడిట్ కార్డు తరహాలో ఈ స్మార్ట్ కార్డులను రూపొందించామని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనల మేరకు ఈ కార్డులపై రాజకీయ నాయకుల ఫోటోలు లేకుండా, కుటుంబ పెద్ద ఫోటోతో పాటు సభ్యుల పేర్లన్నీ పొందుపర్చడం జరిగిందన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా డైనమిక్ కీ రిజిస్టర్‌తో అనుసంధానం చేయబడిందని, తద్వారా ప్రతి లావాదేవీ సెంట్రల్ ఆఫీసులో వెంటనే నమోదు అవుతుందని వివరించారు.

**రేషన్ పంపిణీ సమయాలు** ఈ క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులు అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26,796 రేషన్ షాపుల్లో ప్రతి నెలా 1 నుండి 15వ తేదీ వరకు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరియు సాయంత్రం 4:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అయితే, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, ప్రభుత్వ పింఛన్లు పొందే దివ్యాంగులకు గత మూడు నెలల నుండి 26 నుండి 30వ తేదీ వరకు వారి ఇంటి వద్దే రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని, స్వయంగా ఆ జిల్లాలో పర్యటించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని మంత్రి హామీ ఇచ్చారు.

**దీపం-2 పథకం విజయవంతం** గత ఏడాది నవంబర్‌లో దీపావళి నుండి ప్రారంభించిన దీపం-2 పథకం విజయవంతంగా అమలు అవుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మొదటి విడతలో 97.59 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేసి, రూ.764 కోట్ల రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ప్రారంభమైన రెండో విడతలో ఇప్పటి వరకు 93.46 లక్షల గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేసి, రూ.747 కోట్ల రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. మరో రూ.35 కోట్లు అడ్వాన్స్ గా ఆయిల్ కంపెనీల వద్ద ఉన్నట్లు తెలిపారు. రెండో విడత కింద ఇంకా సిలిండర్లు పొందనివారంతా ఈ నెలాఖరులోపు పొందాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల కలకలంపై పవన్ కల్యాణ్ సమీక్ష

గత కొన్నేళ్లుగా ఏనుగులు అటవీ ప్రాంతాలను వదిలి జనావాసాల్లోకి ప్రవేశిస్తూ, పొలాల్లో పనిచేసుకుంటున్న వారిపై దాడులు చేసి చంపేస్తుండడం తెలిసిందే. ఏపీలోనూ ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇటీవలే చిత్తూరు జిల్లాలో రామకృష్ణంరాజు అనే రైతు ఏనుగుల దాడిలో బలయ్యాడు. నిన్న సోమవారం కూడా తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో పంప్ హౌస్ వద్ద ఏనుగులు కనిపించాయి. సమీపంలోని పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో, ఏపీ డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తన శాఖ అధికారులు ఆయన ఇవాళ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏనుగుల గుంపులు పొలాలపైకి రాకుండా, వాటిని అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఏనుగుల సంచారం ఉండే ప్రాంతాల్లో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తుండాలని, గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ఏనుగుల తాకిడిపై వారికి ముందుగా సమాచారం అందిస్తుండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఏనుగుల ప్రభావిత గ్రామాల్లో అటవీశాఖ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## షార్‌లో రాకెట్ ప్రయోగం

షార్‌లో బుధవారం సాయంత్రం 5.40 గంటలకు రాకెట్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేశారు. జీఎసఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ద్వారా ఇస్రో-నాసా ఉమ్మడిగా రూపొందించిన నిసార్ ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపనున్నారు. ఈ ప్రయోగ నేపథ్యంలో షార్‌లో సందడి వాతావరణం నెలకొంది. మన.. అమెరికా శాస్త్రవేత్తలతో పాటు ఇస్రోలోని అన్ని సెంటర్ల డైరెక్టర్లు షార్‌కు చేరుకొని ప్రయోగ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 2.10 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా కొనసాగుతోంది. అన్నీ సజావుగా సాగితే నిర్దేశిత సమయంలో జీఎసఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని రోదసిలోకి చేర్చనున్నారు. మరోవైపు భద్రతను కట్టుదిట్టం చేశారు. జలమార్గంలో కోస్టల్ గార్డులచే.. షార్ చుట్టూ పక్కల అడవుల్లో సీఐఎసఎఫ్ సిబ్బందితో జల్లెడ పడుతున్నారు.

**దేవాలయాల్లో పూజలు** జీఎసఎల్వీ-ఎఫ్ 16 ప్రయోగం విజయవంతం కావాలంటూ రాకెట్ నమూనాతో మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఇస్రో చైర్మన్ నారాయణన్ దర్శించుకున్నారు. శ్రీవారి పాదాల వద్ద నమూనాను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీఎసఎససీ డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ అమిత్‌కుమార్ పాత్ర, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస గుప్తా, చైర్మన్ పీఎస్ యశోద, సైంటిఫిక్ సెక్రటరీ జయంతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడినీ దర్శించుకున్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ప్రత్యేక పూజలు చేశారు. వీఎసఎససీ డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఎంఎసఏ డిప్యూటీ డైరెక్టర్ గోపికృష్ణ పాల్గొన్నారు. వీరికి ఆలయ సహాయ కమిషనర్ ప్రసన్న లక్ష్మి దర్శన ఏర్పాట్లు చేశారు. 'నాసా-ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ (నిసార్) ఉపగ్రహాన్ని జీఎసఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్నాం. ఇది భూఉపరితల పరిశీలన, వాతావరణం మార్పుల అధ్యయనానికి ఉపయోగపడుతుంది. కేవలం 12 రోజుల్లోనే భూగోళమంతా తిరిగే సామర్థ్యం దీనికి ఉంది. ఈ ఉపగ్రహంలో ఇస్రో ఎస్-బ్యాండ్, నాసా ఎల్-బ్యాండ్ పేలోడ్స్ అమర్చాం. ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన 40 రోజుల తర్వాత సేవలు అందుబాటులోకి వస్తాయి.

# వచ్చే ఏడాది మార్చిలోగా రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పూర్తి



**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**పలాస, చీఫ్ బ్యూరో జూలై 29:పల్లె వెలుగు** పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ని వచ్చే ఏదాది మార్చి నెలలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైల్వే ఫ్లైఓవర్ వంతెన పునః పనులకు శాసనసభ్యులు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ప్రజా సహకారంతో శాశ్వతంగా నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో రైల్వే బ్రిడ్జి నిర్మాణ గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో రైల్వే బ్రిడ్జి పనులను ప్రారంభించగలిగామన్నారు. రైల్వే శాఖ మంత్రి నీ స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కలిసి కృషి ఫలితంగా బ్రిడ్జి నిర్మాణానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న సుమారు 6 కోట్ల బిల్లులను గుత్తేదారులకు చెల్లించినట్లు వెల్లడించారు. రైల్వే వంతెన పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరంతర పర్యవేక్షణతో పనులు వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జిల్లాకు తీసుకువచ్చి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి ను ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలిపారు. రైల్వే వంతెన నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన పేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేస్తామని, రైల్వే శాఖ నుండి నష్టపరిహారాన్ని కూడా పంపిణీ చేస్తామన్నారు. బ్రిడ్జ్ నిర్మాణం వల్ల ఏ ఒక్కరూ నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**ప్రజల సహకారంతోనే ఎయిర్ పోర్టు నిర్మాణం** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని మంత్రి పేర్కొన్నారు. శ్రీకాకుళం , కుప్పం జిల్లాలో ఎయిర్పోర్టు నిర్మాణాలకు ప్రభుత్వం ప్రతిపాదించిందని, ఇందుకోసం టిడ్కో నుండి నిధులు మంజూరు చేసి సర్వే నిర్వహించి భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే వలన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. అమరావతి ల్యాండ్ పోలింగ్ విధానం పాటించి ఇక్కడ రైతులకు న్యాయం జరిగేటట్లు, అదేవిధంగా విమానాశ్రయము నిర్మించి అభివృద్ధి చెందే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలిపారు. త్వరలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ , రెవెన్యూ యంత్రాంగంతో ఎయిర్పోర్టు నిర్మాణం వలన భూములు కోల్పోయే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు. ఎయిర్ పోర్టు నిర్మించనున్న ప్రాంత రైతులకు ప్రభుత్వం నుంచి మెరుగైన ప్యాకేజీ అందేలా కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా భూ సమస్యలు పరిష్కరించి ఉపాధి కోల్పోయిన వారికి రైల్వే శాఖ నుండి నష్టపరిహారం అందించనున్నామన్నారు. ప్రతి మంగళవారం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉంటే పర్యవేక్షించి పరిష్కరిస్తానన్నారు. కేంద్రపరంగా సహాయం అవసరమైతే కేంద్ర విమాన యాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు రైల్వే వంతెన నిర్మాణానికి అవసరమైన మెటీరియల్, శాంతి భద్రతల సమస్యలు లేకుండా పనులు వేగవంతానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అనంతరం రైల్వే బ్రిడ్జి నిర్మాణం లో భూములు కోల్పోయిన 9 మంది భూ యజమానులకు 22 లక్షల 19 వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.అంతకుముందు వజ్రపు కొత్తూరు మండలం పూడిక లంకలో అంచనా వ్యయం రూ.4కోట్లతో నిర్మించనున్న వంతెన పునః నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు గౌత శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, శాసనసభ్యులు గౌతు శిరీష, విశాఖపట్నం గతి శక్తి ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉప ప్రధాన ఇంజనీర్ పంకజ్ చౌహాన్, వాల్టేర్ ఏ ఎక్స్ ఈ ఎన్/కన్స్ట్రక్షన్/ ఆర్ ఎస్ పి డి.ప్రకాష్ రావు, ఆర్డిఓ జి. వెంకటేష్, తాసిల్దార్ టీ. కళ్యాణ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, పాల్గొన్నారు.

## ఖరీఫ్‌పై ఆశలు

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో వ్యవసాయశాఖ 2,76,500 ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేసింది. ఇప్పటికే 1,71,523 ఎకరాల్లో రైతులు నాట్లు వేశారు. మరో లక్షా 5 వేల ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉన్నది. ప్రస్తుతం వర్షపు నీటితో పొలాలన్నింటినీ దున్ని రైతులు నాటుకు సిద్ధం చేశారు. ఈ సీజన్‌లో 48 వేల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటికే 38,457 ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశారు. అవన్నీ మొలకెత్తాయి.

**వరినాట్లు ముమ్మరం** అలాగే 4 వేల ఎకరాల్లో మొక్కజొన వేయాల్సి ఉండగా 2,620 ఎకరాల్లో విత్తనాలు వేయడం పూర్తయింది. 3 వేల ఎకరాల్లో పెసర, కంది పంటలు వేస్తారని అంచనా వేయగా 512 ఎకరాల్లో మాత్రమే ఈ పంటలు సాగయ్యాయి. వరి, మొక్కజొన్న, పత్తి పంటలు వ్యవసాయశాఖ అంచనా వేసిన మేరకు సాగవుతాయని భావిస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద కరీంనగర్ జిల్లాలోని 1,39,787 ఎకరాలు సాగవుతాయి. ఇందులో లక్ష ఎకరాలు ఎల్ఎండీ దిగువన ఉండగా 39 వేల ఎకరాలు ఎల్ఎండీ ఎగువన ఉన్నాయి. కాకతీయ కాలువ ద్వారా ఈ ఆయకట్టుకు నీరు అందుతుంది. ఈ ఆయకట్టు మొత్తం ప్రస్తుతం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమై ఇప్పటికే సగం వరకు నాట్లు వేశారు. బోరుబావులు, ఓపెన్ బావులు, చెరువులు, కుంటల కింద మరో లక్షా 30 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. ఇప్పటికే జిల్లాలో అంచనా వేసిన విస్తీర్ణంలో 50 శాతం నాట్లు పూర్తికాగా మిగతా నాట్లు మరో 15 రోజుల్లో పూర్తవుతాయని భావిస్తున్నారు.

# మీ ఉద్యోగం పదిలంగా ఉండాలంటే.. కాసులు ఇచ్చుకోవాలి మరి




**ముక్కు పిండి వసూలు చేస్తున్న వైనం**

**జిల్లా అధికారులకు ఇవ్వాలి అందరు కలిపి ఇవ్వండి?**

**ఓ ప్రభుత్వ కార్యాలయంలో వింత ఆచారం**

**ఆదోని ప్రతినిధి, జులై 29,పల్లె వెలుగు** కర్నూలు జిల్లాలో ఓ నియోజకవర్గంలో నీ ఉద్యోగం పదిలంగా ఉండాలంటే కాసులు ఇవ్వాల్సిందేనని అధికారులు కింద సిబ్బందికి ఆదేశిస్తుంటే పై అధికారులు ఒత్తిడి తట్టుకోలేక ఉన్న కాటికి ఇస్తూ విధులు నిర్వహిస్తున్నారని చెప్పవచ్చు. నియోజకవర్గం లో ఆ కార్యాలయంలో అంత ఓ అధికారి కనుసంధానంలోనే ఈ వ్యవహారం అంతా నడుస్తుందని,ఆ కార్యాలయ సిబ్బంది చర్చించుకోవడం ఇందుకు మరింత బలం చేకూరిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. తమ సిబ్బంది అడిగిన డబ్బులు ఇవ్వకపోతే మరీ ముక్కు పిండి వసూలు చేస్తూ జేబులనింపుకుంటున్నారని, ఇది ఏంటని ఎవరైనా ప్రశ్నిస్తే నువ్వు ఎవరు నీ స్థాయి ఏంటి నువ్వు నాతోనే పెట్టుకుంటావా అయితే జిల్లా అధికారులకు చెప్పి ఏం చేయాలో అది చేస్తామని భయాందోళనకు గురి చేస్తున్నారని, మేము అడిగిన వాటాలో జిల్లా శాఖ అధికారులకు కూడా ఇవ్వాలని వెంటనే కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఒక్కొక్కరు తమ వాటగా రూ వేలలో ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారంటే ఈ కార్యాలయంలో ఎంత అవినీతి జరుగుతుందో చెప్పవచ్చు. మీటింగ్ లో కిందిస్థాయి సిబ్బంది అందరికీ కూడా పై అధికారి తెలిపారని, కావున అందరూ తెచ్చివ్వాలని లేని సమక్షంలో మరుసటి రోజు నుండి మీరు విధులు సరిగా నిర్వహించడం లేదని జిల్లా అధికారులకు నివేదికలు పంపుతామని హెచ్చరించినట్లు విశ్వాసనీయ సమాచారం. ఈ తంతంగామంతా ఆ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు సిబ్బంది ఫోన్ కాల్ లో రికార్డ్ అయిందని సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఈ విధంగా వసూల్ చేయడం పై ప్రజల నుండి సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న ఆ శాఖపై సంబంధిత జిల్లా అధికారులు ఎలాంటి నిఘా ఉంచకపోవడం వసూళ్లు నిజమే? అని అనుమానం లేకపోలేదు. గతంలో కూడా ఆ శాఖలో ఇదే తంతంగం కొనసాగినప్పటికీ ప్రస్తుతం నేటి వరకు కూడా అలాగే కొనసాగుతుందని చెప్పవచ్చు. త్వరలోనే పూర్తి వివరాలు తో నంది న్యూస్ కథనంలో ప్రచురించబడుతుంది.

## కాంగ్రెస్‌లో పదవుల పండగ!



వహిస్తున్నారంటూ ఓ సందర్భంలో అసహనం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం వద్దకు జాబితా చేరనున్న నేపథ్యంలో ఆమోదం లాంఛనమేనని, వారంలోపే పోస్టుల భర్తీ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను కూడా వారం లోపే ప్రకటించనున్నట్లు పేర్కొంటున్నాయి. పార్టీ కమిటీల కూర్పుతోపాటు నామినేటెడ్ పదవుల భర్తీకి పేర్లు ప్రతిపాదించేందుకు టీపీసీసీ నియమించిన పరిశీలకులతో మంగళవారం మీనాక్షీ నటరాజన్, మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం ఏడు గంటల దాకా ఉమ్మడి జిల్లాల వారీగా జరిగిన సమావేశాల్లో ప్రతిపాదించిన పేర్లు, ఇతర అంశాలకు సంబంధించి మీనాక్షి, మహేశ్‌గౌడ్ లేవనెత్తిన సందేహాలను పరిశీలకులు నివృత్తి చేశారు. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఇద్దరి పేర్లను ప్రతిపాదించగా, పార్టీ కమిటీల కూర్పు, పదవుల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చామని, సామాజిక న్యాయానికీ పెద్ద పీట వేశామని వివరించారు. కాగా, నామినేటెడ్ పోస్టుల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి.. నిర్ణయం తీసుకుంటామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ తెలిపారు. పరిశీలకులు, నేతలతో సమావేశాల తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు సుదీర్ఘంగా సేవలందించిన ముఖేశ్‌గౌడ్, శివశంకర్‌ల విగ్రహాలను హైదరాబాద్‌లో పెట్టాలని కార్యకర్తలు అడుగుతున్నారని, ఈ విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు.

# స్థాయి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

## నామినేషన్లు ఉపసంహరించుకున్న ఇద్దరూ అభ్యర్థులు

## ఆగస్టు 1న నియామక పత్రాల అందజేత




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. 7 మంది కార్పొరేటర్లు నామినేషన్లు వేయగా, ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి ఇద్దరూ అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 5 స్థానాలకు ఐదుగురే బరిలో ఉండటంతో ఎన్నికలు ఏకగ్రీవంగా కానున్నారు. కాగా ఆగస్టు 1న అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు.

**బరిలో ఉన్న అభ్యర్థులు–** 1. అహమ్మద్ షేక్ – 50వ వార్డు 2. నారాయణ రెడ్డి ఇప్పల 3. మునెమ్మ కురువ 4. వెంకటేశ్వర్లు వై. 5. సాంబశివ రావు చేన్నబోయిన

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు... మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసిన ఎంపీ, కర్నూలు జిల్లాలోని విద్యా రంగం సమస్యల పై చర్చించారు... ఈ సందర్భంగా జిల్లాలో విద్యాభివృద్ధికి సహకరించాలని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కోరిన ఎంపీ నాగరాజు..అనంతరం జిల్లాలో కేంద్రియ విద్యాలయంను ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు...



# తెల్లవారుజామున.. సదా సీదాగా మాజీ ఎమ్మెల్యే రోడ్ పై టిఫిన్ చేసిన శిల్పా రవి రెడ్డి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ఈరోజు ఉదయం స్థానిక బర్మల్ వీధి మున్సిపల్ హై స్కూల్ రోడ్ లో ఉన్న విజయ్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగి సామాన్యునిగా బాబు ఒక దోస వెయ్ అంటూ దోస వేయించుకొని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి టిఫిన్ చేశారు. అక్కడ ఉన్న ప్రజలు, యూత్ ని ఒక్కసారిగా అశ్చర్యానికి గురి చేశారు. మాజీ ఎమ్మెల్యే ను చూసిన జనం రేయ్ శిల్పా సార్ అంటూ ఫోన్?లో టిఫిన్ చేస్తున్న ఫోటో క్లిక్ మనిపించారు. నంద్యాల ప్రజలే ఆయన కుటుంబం ఆయన నంద్యాల లో ఎక్కడ ఉంటే అక్కడ తన కుటుంబం అనే విధంగా నంద్యాల ప్రజలు అభిప్రాయ పడ్డారు.

# ల్యాబ్ టెక్నీషియన్ లేక ఇబ్బందులు

## నియమిస్తామన్న జిల్లా వైద్య శాఖాధికారి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29 :** జబ్బు చేసిన వ్యక్తికి రోగ నిర్ధారణ చేయాలంటే రక్త పరీక్షలు తప్పనిసరి. రక్త పరీక్షలను బట్టి రోగికి ఎలాంటి మందులు వాడాలన్న విషయాన్ని సంబంధిత వైద్యాధికారి నిర్ధారిస్తారు. రక్త పరీక్షలు లేకుండా మందులు సిఫార్సు చేయడం అన్నది సాధ్యం కానీ విషయం. ఇలాంటి రక్త పరీక్షలు చేయాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్ అంటూ ఒక ఉద్యోగి తప్పనిసరిగా ఉండాల్సి ఉంటుంది. నెల రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు అసౌకర్యాలకు గురి అవుతున్నారు. బండి ఆత్మకూరు, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్లు గా పనిచేస్తున్న నరసయ్య, గౌస్ లను నంద్యాల జిల్లా మలేరియా కేంద్రానికి నెల రోజుల క్రితమే బదిలీ చేశారు. ఆనాటి నుండి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ టెక్నీషియన్ లను నియమించలేదు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళితే రక్త పరీక్షలు బయట చేయించుకొని రండని వైద్య సిబ్బంది పేర్కొంటూ ఉండటంతో రోగులు అసౌకర్యాలకు గురి అవుతూ ఉన్నారు. రక్త పరీక్షలు బయట చేయించుకొని రండి అంటూ వైద్య సిబ్బంది గత్యంతరం లేని పరిస్థితులలో సిఫారసు చేస్తూ ఉన్నారు. వారం రోజుల క్రితమే నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శ్యామ్ సుందర్ శర్మ అనే ల్యాబ్ టెక్నీషియన్ నియమించారు. అక్కడ మూడు రోజులపాటు విధులు నిర్వహించి మిగతా మూడు రోజులు బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించాల్సిందిగా జిల్లా వైద్యాధికారులు ఆదేశాలు జారీ చేశారు. సదరు ల్యాబ్ టెక్నీషియన్ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరిన మూడు రోజులకే నాలుగు రోజుల పాటు సెలవులో వెళ్ళిపోయారు.




**రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ ను నియమిస్తాం**

**డిఎంహెచ్ఓ వెంకటరమణ** బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ నియమిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ మంగళవారం పల్లె వెలుగు విలేకరితో మాట్లాడుతూ అన్నారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ నియమించడం జరిగిందని అక్కడ మూడు రోజులు బండి ఆత్మకూరు లో మూడు రోజులు విధులు నిర్వహిస్తారని వెంకటరమణ తెలిపారు. అయితే అక్కడ ల్యాబ్ టెక్నీషియన్ సెలవులో వెళ్లిపోయారని బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ ల్యాబ్ నియమించాలని కోరిన మేరకు ఒకటి రెండు రోజుల్లో ల్యాబ్ టెక్నీషియన్ నియమించడం జరుగుతుందని డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ తెలియజేశారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయాలి

## అన్ని శాఖల సమన్వయంతో ఫలితాలు సాధించాలి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డా.పి.కృష్ణయ్య

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధాన్ని అమలు చేయాలని, అన్ని శాఖలు బాధ్యత తీసుకుని ఫలితాలను సాధించాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.పి.కృష్ణయ్య అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తో కలిసి స్టేక్ హోల్డర్ విభాగాలతో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణ అనేది చాలా ముఖ్యమని, అందులోనూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు చాలా ప్రమాద కరమని, అక్టోబర్ 2 లోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి నెల మూడవ శనివారం క్షేత్ర స్థాయిలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే, ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఉందో అధికారులు గుర్తించాలన్నారు. పట్టణాలు, నగరాల్లో జనాభా ఎక్కువగా ఉండడం వల్ల సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, మున్సిపల్ కమిషనర్లు ఈ అంశంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఒకప్పుడు గుడ్డ సంచులు, వైర్ బ్యాగ్ లతో మార్కెట్ కి వెళ్ళేవారమని, మరల పాత పద్ధతికి వెళ్ళేలా చర్యలు తీసుకోవాలన్నారు.. పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఫంక్షన్ హాల్ లు, కళ్యాణ మండపాలు, ఆస్పత్రులు, షాపింగ్ కాంప్లెక్స్ లు, ఆస్పత్రులు, కూరగాయల మార్కెట్ లు, దేవాలయాల్లో, హెూటల్స్, చికెన్ షాపులు తదితర ఎక్కువ జనాభా వచ్చే ప్రాంతాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు..ఈ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకానికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్ లు, బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులను అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు...చేనేత జౌళి శాఖ సహకారంతో మెప్మా అధికారులు మహిళా సంఘాల సభ్యులతో గుడ్డ సంచులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే గ్రామాల్లో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు అయ్యేలా డిపిఓ, డి ఎల్ పి ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు..గ్రామ స్థాయిలో ప్రజలను ఈ అంశంలో చైతన్య పరిచేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.. ఎయిర్పోర్ట్, రైల్వే స్టేషన్, ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాండ్ లలో కూడా ప్లాస్టిక్ నిషేధం గురించి అడ్వర్టైజ్మెంట్ ల ద్వారా ప్రజలను జాగృతం చేయాలని సూచించారు.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను రవాణా చేస్తే జరిమానా వేయడం జరుగుతుందని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులు వారి క్లయింట్ లకు తెలియచేయాలని సూచించారు.




ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, %మీవీజు% ల ద్వారా జ్యూట్ బ్యాగ్, బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచుల ఉత్పతి చేసేందుకు చిన్న చిన్న యూనిట్ లు ఏర్పాటు చేసేందుకు ప్రమోట్ చేయాలని చైర్మన్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు..ఉద్యాన పంటల సాగులో మల్చింగ్ షీట్స్ ఉపయోగించకుండా ప్రత్యామ్నాయంగా ఏమి ఉపయోగించాలి అని వెరిఫై చేయాలని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 2 వ తేది నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.. జూన్ 5 వ తేదీ నుండి ప్లాస్టిక్ వాడకం పై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు..పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ, కమర్షియల్ ట్యాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో మల్టీ డిపార్ట్మెంట్ టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి నిషేధం కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకుంతున్నామని కలెక్టర్ వివరించారు.. సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, గనుల శాఖ డిడి రవిచంద్, డి ఎస్ ఓ రఘువీర్, డి పి ఓ భాస్కర్, డిటీసీ శాంత కుమారి, మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ యాంత్రికరణ పథకంలో డ్రోన్ మంజూరు



**దొర్నిపాడు జూలై 29 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామానికి చెందినభూపనపాటి సతీష్ అనే రైతుకు రాష్ట్ర ప్రభుత్వము కిసాన్ యాంత్రికరణ పద్ధతిలో భాగంగా 80 శాతం సబ్సిడీతో దొర్నిపాడు యూనియన్ బ్యాంకు వారి సహకారంతో ప్రభుత్వం డ్రోన్ మంజూరు చేసినట్లుమండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు ప్రభుత్వం మంజూరు చేసిన డ్రోన్ ను మంగళవారం రైతు సేవా కేంద్రం నందు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దొర్నిపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో గల భూపనపాటి సతీష్ అనే రైతుకు కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 10 లీటర్ల సామర్థ్యం గల డ్రోన్ ను 80% సబ్సిడీ లో దొర్నిపాడుమండల కేంద్రం లో గల యూనియన్ బ్యాంక్ తరుపున ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. అని ఆమె తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 5 మంది రైతులు గ్రూప్ గా ఏర్పడి అందులో ఒకరు డ్రోన్ పైలెట్ గా ఎంపిక చేసి ప్రభుత్వం 12 రోజుల శిక్షణాతరం 80% సబ్సిడీ లో డ్రోన్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు. డ్రోన్ కావాల్సిన రైతులుమండల వ్యవసాయశాఖ కార్యాలయం ను సంప్రదించగలరుతెలిపారు. ఈ కార్యక్రమంలో దొర్నిపాడుయూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వివిధ శాఖల పనితీరు సూచికల లక్ష్యాలను సాధించాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక అమలులో భాగంగా వివిధ శాఖల పనితీరు సూచికల లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో%శ్రీశ్రీ% స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ – కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాల సాధన అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అమలులో భాగంగా ప్రతి సంవత్సరం 15% అభివృద్ధిని సాధించేందుకు వీలుగా ఆయా శాఖల అభివృద్ధి లక్ష్యాలతో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశించడం జరిగిం దన్నారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖలు గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అలాగే 2025–26 సంవత్సరానికి నిర్దేశించబడిన నెల, త్రైమాసం, అర్ధ సంవత్సరం, సంవత్సర లక్ష్యాలను కూడా పొందుపరచాలన్నారు..అదే విధంగా జిల్లా కు నిర్దేశించిన టార్గెట్ లను మండల వారీగా విభజించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.. ఆగస్టు 8 వ తేదీ లోపు మండల స్థాయి డేటా ఎంట్రీని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..వివరాలను పోర్టల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారూ.. ప్రతినెల పనితీరు సూచికల లక్ష్యాల సాధనపై సమీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, ఏడి భారతి పోర్టల్ లో పనితీరు సూచికల లక్ష్యాలను ఏ విధంగా పొందుపరచాలన్న విధానాన్ని మార్గదర్శనం చేశారు. సమావేశంలో ఎస్ ఈ ఉమాపతి,సీఈఓ జడ్పి నాసర రెడ్డి,హౌసింగ్ పీడీ చిరంజీవి, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకట రమణయ్య, , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు



# చెక్కులను పంపిణీ చేసిన బుడ్డా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29:** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గంలో 16 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేయగా, ఇందులో మండల పరిధిలోని కాకునూరు,ఏ కోడూరు, గాలి చెన్నయ్యపాలెం గ్రామాలకు చెందిన బాధితులు ఉన్నారు. ప్రాణాపాయ స్థితిలో అనారోగ్యం బారిన పడిన నిరుపేదలకు ఇండియా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తూ ఉందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.



# యూరియా దొరకక రైతుల ఇక్కట్లు

### ఖరీఫ్ కర్షకుల పాలిటి కష్టకాలం
### ప్రైవేట్ డీలర్లకు గుప్పిట్లో యూరియా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29 :** ఖరీఫ్ సీజన్ కర్షకులపాలిటీ కష్ట కాలంగా మారింది. కర్నూల్ కడప కాల్వకు గత ఏడాది కంటే 20 రోజుల ముందుగానే నీళ్లు రావడంతో రైతులు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. దీంతో రైతులు హడావిడిగా ఉరుకుల పరుగుల మీద నారుమళ్ల ను వేశారు. మండలంలో ప్రత్యేక 25వేల ఎకరాల ఆయకట్టు సాగుతూ ఉండగా ప్రస్తుతం పదివేల ఎకరాలు మాత్రం సాగులో ఉంది. ఈ లెక్కన బండి ఆత్మకూరు మండలంలోని 13 రైతు భరోసా కేంద్రాల ద్వారా 263 టన్నుల యూరియా అంటే 5,852 బస్తాల యూరియాను వారం రోజుల కిందటే పంపిణీ చేశామని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. వీటితోపాటు ఏ కోడూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం లో 40 టన్నులు, సంత జూటూరులోని పరమటూరు సహకార సంఘంలో 34 టన్నుల మేర యూరియా ఇచ్చి పంపిణీ చేశారు. తర్వాత 2 సహకార సంఘాలకు యూరియా పంపిణీ నిలిపివేశారు. రెండు రోజుల క్రితమే పారిన పల్లెకు 266 తన్నులు ఎర్రగుంట్లకు 265 టన్నుల లెక్కన యూరియా బస్తాలు రాగా పంపిణీ ఈపాటికి అయిపోయింది. బండి ఆత్మకూరులో 11 టన్నుల యూరియా నిల్వ ఉండగా మరో రెండు వందల అరవై టన్నులు వచ్చిన తర్వాత పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులు నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం ఈ వారానికి గాను మరో 270 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని వ్యవసాయ అధికారులు అంచనా వేసుకుంటున్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం నుండి రైతులకు 53 టన్నులు అంటే 1100 బస్తాల యూరియా అవసరము ఉంటుందని వ్యవసాయ అధికారులు మార్కెఫెడ్ శాఖకు ఇండెంట్ ను పంపడం జరిగింది. అయితే వ్యవసాయ శాఖ అధికారులు పంపిన ఇండెంట్ లో ఇందులో సగం మాత్రమే ఇస్తామని మార్క్ఫెడ్ అధికారులు పేర్కొంటూ ఉండటం గమనార్హం. పోయిన ఏడాది ఖరీఫ్ సీజన్ జూలైలో 10 యూరియా తీసుకున్నారు. ఈసారి అదనంగా 260 టన్నులు అదనంగా తీసుకోవడం జరిగింది. ఇందుకు కారణం ఏమిటంటే గత ఏడాది ఆగస్టు 15 తర్వాత కర్నూల్ కడప కాల్వకు నీరు విడుదల కావడం జరిగింది. ఈ సంవత్సరం నెలరోజులు ముందుగానే కేసీ కాలువకు నీరు విడుదల కావడం వల్ల రైతులు త్వరితగతిన నారుమళ్ళను వేయడం వల్ల యూరియా అవసరం కావడంతో రైతులు ఎరువుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

**ప్రైవేట్ డీలర్లకు అధిక మొత్తంలో యూరియా** రైతు భరోసా కేంద్రాలతో పాటు ఈ సంవత్సరం ప్రైవేటు డీలర్లకు కూడా మార్కెట్ సంస్థ అధిక మొత్తంలో యూరియాను పంపిణీ చేసింది. ఈ కారణంగా రైతు భారీ స్థాయి కేంద్రాలలో యూరియా ఏర్పడటంతో పాటు సొసైటీ పరిధిలో కూడా యూరియా మంజూరును అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో యూరియా కొరత ఏర్పడడంతో రైతులు పెట్టుబడుల కోసం సొమ్ము కోసం చేతులు చాచినట్లు, పొలంలో యూరియా చల్లేందుకుగాను ఇతర రైతుల వద్ద అన్నదాతలు అరువు లెక్కన చేతులు చాచే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రైవేటు డీలర్లకు ఎక్కువ మొత్తంలో యూరియా పంపిణీ చేస్తూ, ఎరువులు లేవంటూ కొలతలు సృష్టించి అన్నదాతలను ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నారు.

**ఎమ్మెల్యే చెప్పినా...** ఖరీఫ్ సీజన్లో కర్నూలు కడప కాల్వ రైతాంగానికి ఎలాంటి ఎరువుల కొరత లేకుండా చూడాలని శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డ రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. మరోవైపు రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని ఈ విషయంలో ఎలాంటి తేడాలు వచ్చిన సంబంధిత వ్యవసాయ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెండు రోజుల క్రితమే కలెక్టర్ హెచ్చరించడం జరిగింది. ప్రస్తుతం ఎరువుల కొరకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నది బహిరంగ రహస్యం. కేవలం ప్రైవేట్ డీలర్లకు మార్క్ ఫెడ్ ఎరువులను పంపిణీ చేయడం వల్ల ఎరువుల కొరత ఏర్పడింది అన్నది కూడా నగ్నసత్యం. ప్రైవేట్ డీలర్లు అధిక ధరలకు ఎరువులు అమ్ముకోవాలన్న కారణంతోనే ఎరువుల కొరత సృష్టించారని అన్నదాతలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గత రబీ సీజన్లోనే నంద్యాల జిల్లాకు చెందిన ఓ వ్యవసాయ శాఖ అధికారి అధిక మొత్తంలో ఎరువులను ప్రైవేటు యాజమాన్యాలకు తరలించి సొమ్ము చేసుకొని ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందుల పాలు చేశారన్న విషయం మండలంలో ప్రస్తుతం గుప్పుమంటోంది.

# రోడ్డు వేశారు.. స్తంభాలు మరిచారు..

## ప్రమాద అంచుల్లో వాహనదారులు..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రం నుండి వ్యవసాయ కళాశాల వరకు మూడు కిలోమీటర్ల రోడ్లును ఆర్ అండ్ బి అధికారులు వేశారు. దారిలో అపసవ్యంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించకుండా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యంగా రోడ్డు వేయడంతో రాబోవు ప్రమాదాలను హెచ్చరిస్తున్నాయి. రాత్రిపూట రాకపోకలు సాగించే వాహనదారులకు పెను ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ప్రజలు, భక్తులు, స్థానికులు విమర్శిస్తున్నారు.వివరాల్లోకి వెళితే 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం బోయిలకుంట్ల నుండి మహానంది క్షేత్రానికి సుమారు 8 కిలోమీటర్ల రహదారిని నిర్మించేందుకు టెండర్లు ఆహ్వానించారు. అందులో ఎం. సి ఫారం గ్రామం వరకు సుమారు ఐదు కిలోమీటర్ల రహదారిని అప్పటి టీడీపి ప్రభుత్వం పూర్తి చేసింది. 2019లో జరిగిన ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ పరాజయం కావడంతో మూడు కిలోమీటర్ల మేర రోడ్డు పనులు ఆగిపోవడం జరిగింది. 2019 తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం హయాంలో గుంతల రోడ్డు కు ఒక గంపెడు మట్టి వేసిన పాపాన కూడా పోలేదు. పలుసార్లు టెండర్లకు పోయిన టెండర్ దారులు ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ఎక్కడికి అక్కడ నిలచిపోయాయి.2024వ సంవత్సరంలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కృషిచేసి పాత టెండర్లని పునరుద్ధరించి, సుమారు రూ.ఏడు కోట్ల 40 లక్షలతో జనవరి 25న రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఫారెస్ట్ అధికారులు కొద్దిరోజులు రోడ్డు నిర్మాణం నిలిపివేయడంతో, శ్రీశైలం ఎమ్మెల్యే ఈ విషయం గూర్చి అసెంబ్లీలో ప్రస్తావించి రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలగించారు. ఈ మూడు కిలోమీటర్ల పరిధిలోనికి 33 కెవి విద్యుత్ లైన్ ను కొత్తగా బోయలకుంట్ల మెట్ట నుండి మహానందికి గత ప్రభుత్వంలో అధికారులు వేశారు.ఈ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ సమయంలో శ్రీశైలం ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను త్వరగా రోడ్డు పనులకు అడ్డుగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు వారి ఉన్నత అధికారులకు స్తంభాలను తొలగించేందుకు సుమారు రూ.60 లక్షలు నిధులు అవసరమని నివేదికలు పంపించినట్లు తెలిసింది. ప్రస్తుతం రోడ్డు విస్తరణలో బాగంగా ఆర్ అండ్ బి శాఖ వద్ద రూ. 20 లక్షల నిధులు ఉన్నట్లుగా అధికారులు తెలిపినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఓ కొలిక్కి రాకముందే టెండర్దారులు రోడ్డుకు స్తంభాలు అడ్డంగా ఉన్న రోడ్డు విస్తరణ పనులను యధావిధిగా కొనసాగించారు. 21 అడుగులు వెడల్పు వున్న రోడ్డులో విద్యుత్ స్తంభాలు అక్కడక్కడ సుమారు రెండు అడుగుల లోపల ఉన్నాయి. ఈ విద్యుత్ స్తంభాల వలన రాకపోకలు నిర్వహించే వాహనాలకు, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు, ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని, పలువురు ప్రయాణికులు, గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నారు.



**విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు రూ.60 లక్షలు మంజూరు.**

**విద్యుత్ శాఖ డీఈ. సుబ్రహ్మణ్యం..** మహానంది మండలంలోని ఎం సి ఫారం గ్రామం నుంచి మహానంది క్షేత్రం వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రూ. 60 లక్షలు నిధులు అవసరమని ఉన్నతాధికారులకు నివేదికలు పంపామని నిధులు మంజూరయ్యాయని విద్యుత్ శాఖ డీఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.కానీ విద్యుత్ శాఖకు ఆర్ అండ్ బి శాఖ నుంచి నిధులు జమ కానందున, విద్యుత్ స్తంభాల పునరుద్ధీకరణ పనులు ఆలస్యం అవుతున్నాయని అన్నారు.

# శ్రీశైలం చెక్ పోస్ట్ వద్ద ఆర్టీసీ డిపో ముస్లిం డ్రైవర్ను టోపీ తీసి టోల్గేట్ దాటాలని ఇబ్బందికి గురిచేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** శ్రీశైలం చెక్ పోస్ట్ వద్ద ఆత్మకూర్ ఆర్టిసి డిపో కు చెందిన ఓ ముస్లిం డ్రైవర్ ముస్లిం టోపీ ధరించి డ్రైవింగ్ చేస్తున్నందుకు శ్రీశైలం చెక్ పోస్ట్ సిబ్బంది చేసిన అభ్యంతరాన్ని ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్,ఏపీ తరపున తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆల్ మేవ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నంద్యాల లోని సలీం నగర్ లో ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఇంజనీర్ ఇమ్రాన్ పాష, గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి అబులైస్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్ఎండి సలీం ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూర్ ఆర్.టి.సి బస్ డిపో నుండి ఒక ముస్లిం డ్రైవర్ను డ్యూటీలో ఉన్నప్పుడు తన సాంప్రదాయ టోపీని తీసివేయమని టోపీ ధరించి శ్రీశైలంకు వెళ్లకూడదని శ్రీశైలం చెక్పోస్ట్ సిబ్బంది కోరడం పై ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సంఘటన భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ఆర్టికల్ 25 ను ఉల్లంఘిస్తున్నదని, డ్రైవర్ తన మతపరమైన గుర్తింపును వ్యక్తీకరించే హక్కుపై ఆమోదయోగ్యం కాని ఉల్లంఘనగా మేము భావిస్తున్నాము అన్నారు. ఇటువంటి చర్యలు వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా సమానత్వం మరియు మత స్వేచ్ఛ సూత్రాలను కూడా ఉల్లంఘిస్తాయిని తెలిపారు. మతపరమైన లేదా సాంస్కృతిక పద్ధతుల ఆధారంగా ఏ విధమైన వివక్ష లేదా వేధింపులను ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గట్టిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, గౌరవనీయులైన నంద్యాల జిల్లా కలెక్టర్తో పాటు సంబంధిత ఆర్ టి సి అధికారులు, శ్రీశైలం చెక్ పోస్ట్ సిబ్బంది మరియు పోలీసు అధికారులను మేము తక్షణమే అభ్యర్థిస్తున్నాము అన్నారు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపి సంఘటకు కారకులైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, ఇకపై ఇలాంటి మతపరమైన వేధింపులు జరగకుండా ఖచ్చితమైన మార్గదర్శకాలను జారీ చేయాలని, అధికారులకు రాజ్యాంగపు విలువలు మత స్వేచ్ఛ పై అవగాహన పెంచేలా శిక్షణ ఇవ్వాలని, అన్ని వర్గాలను కలుపుకుని, గౌరవించడాన్ని ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ మైనారిటీ ఉద్యోగుల హక్కులు మరియు గౌరవాన్ని కాపాడటానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ మోమిన్, సైఫుల్ల మరియు షఫీఉల్లాలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం.. డీకే శివకుమార్ దూరం!

కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల ప్రకటించారు.

ఆ నిధుల కేటాయింపునకు సంబంధించి సిద్ధరామయ్య విధానసౌధలో సమావేశం కానున్నారు.కీలక సమావేశానికి డీకే శివకుమార్ దూరంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని కొంతమంది కాంగ్రెస్ నాయకులు చెబుతుండగా, ఇదేం కొత్త కాదని అధికార వర్గాలు తెలిపాయి. గతంలోను తన పదవీ కాలంలో పలు సమావేశాలకు ఆయన దూరంగా ఉన్నారని చెబుతున్నారు. డీకే శివకుమార్ ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారని, అందుకే ఆయన సమావేశానికి హాజరుకాలేకపోతున్నారని మరికొందరు అంటున్నారు. సాధారణంగా ఇలాంటి సమావేశాలు కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయాల్లో జరుగుతాయి.

ఈసారి విధానసౌధలో ముఖ్యమంత్రి ఛాంబర్లో నిర్వహిస్తున్నారు. డీకే శివకుమార్ను దూరం పెట్టడానికే విధానసౌధలో ఈ సమావేశం జరుగుతోందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

## మునిసిపల్ పిహెచ్ అండ్ నాన్ పిహెచ్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల స్థానిక సలీం నగర్ నందు ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ నందు పబ్లిక్ హెల్త్ వర్కర్లకు మరియు నాన్ పీహెచ్ వర్కర్ల కి మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యాన్ని చెకప్ చేపించుకుంటూ ఉండాలని అలా చేపించుకున్నప్పుడు మనం ఆరోగ్యంగా ఉన్నామా అనారోగ్యంగా ఉన్నామా అనేది తెలుస్తుందన్నారు . అలాగే మన హెల్త్ కు సంబంధించిన మెడిసిన్స్ ని తప్పకుండా వాడాలన్నారు . ప్రజల ఆరోగ్యంతో పాటు మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉందని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ చైర్పర్సన్ , అధికారులు , పారిశుద్ధ కార్మికులు , డాక్టర్లు , తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పారిశుద్ధ్య పనులను ఫిర్యాదులు రాకుండా పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, ప్రకాష్ నగర్, రోజవీధి, ఆశోక్ నగర్, బంగారుపేట, చల్లా కాంపౌండ్ ప్రాంతాల్లో పర్యటించారు. పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వారానికొకసారి ప్రతి వీధిలో పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమన్వయం చేసుకుని తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో పైపులు, ఇతరత్రా ఆటంకాలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్క ఎదుగుదలకు నానో యూరియా కీలకం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 29 :** మొక్క ఎదుగుదలకు అభివృద్ధికి నానో యూరియా కీలకమని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. మంగళవారం సంత జుటూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆమోదించిన నానో ఎరువు ఇఫ్కో మరియు కోరమండల్ నానో యురియాని ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ భారత ప్రభుత్వం చేర్చిందని అన్నారు. ఒక బాటిల్ నానో యూరియాని పంటకు వేస్తే అది ఒక సంచి యూరియా వేసిన దానికి సమానమని ఐసిఏఆర్, కెవి కేలు, స్థానికంగా ఉండే పరిశోధన సంస్థలు రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలు ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల సహకారంతో దీనిని 90 రకాల పంటలు 1100 ప్రాంతాల్లో దీని మీద పరీక్షలు నిర్వహించారని అన్నారు. ఆకుల మీద పిచికారి చేసినప్పుడు నానో యూరియా ఆకు మీద ఉండే స్టోమట ఇతర మార్గాల ద్వారా లోపలికి నేరుగా ప్రవేశించి మొక్క కణాలతో సమిలితం అవుతుందని అన్నారు మొక్క నరాల ద్వారా అన్ని భాగాలకు సులభంగా పంపిణీ అయిపోతుందని వినియోగించుకొని నైట్రోజన్ యొక్క జీవపదార్థంలోని ఖాళీలో నిలువ ఉంటుందని అన్నారు. అది నెమ్మదిగా విడుదలవుతూ మొక్క ఎదుగుదల అభివృద్ధికి కీలకమవుతుందని తెలిపారు. చిన్న సైజు (20-50 ఎన్.ఎం ) నానో యూరియా పంటకు అందుబాటులో ఉండే సామర్థ్యం 80% పెరుగుతుందని అన్నారు. నానో యూరియా వల్ల నత్రజని ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని పంటలు ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచుతుందని అన్నారు. యూరియా ఎరువుల వినియోగాన్ని 50% వరకు తగ్గిస్తుందని పంటల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ రైతులకు లాభాయే కథను పెంచుతుందని అన్నారు. పర్యావరణకు అనుకూలమైనది అని అన్నారు. అనంతరం గ్రామంలో రైతుల సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి పంట నమోదు ప్రక్రియను ఏవో పర్యవేక్షించారు అవసరమేరకు యూరియా పంపిణీ చేస్తామని రైతుని యూరియా వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేయాలని ఏఓ రైతులకు సూచించారు. పశువైద్యాధికారి అనూష మాట్లాడుతూ రైతుల మినీ గోకులం కొరకు దరఖాస్తు పెట్టుకోవాలని నేపియర్ గడ్డి జాతి విత్తనాల కొరకు స్థానిక వెటర్నరీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునంద, ఆయేషా, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి విఆర్ఓ రవీంద్ర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది' ఎంతో ఉపయుక్తం



**హొళగుంద. పల్లె వెలుగు జులై 29** పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఏవో ఆనంద్ లోకదాల్ అన్నారు. మండలం పరిధిలోని సులువాయి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలూరు ఏడిఏ చంగల్ రాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పత్తి పొలాలను పరిశీలించి సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. పంట బీమాకు ప్రీమియం చెల్లించాలంటే రైతులు సాగు చేసిన పంట వివరాలు ఈ-క్రాప్లో తప్పనిసరిగా నమోదుకావాలి, ప్రతి ఒక్క రైతు పంట నమోదు రైతు సేవ కేంద్రంలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. పత్తి పంటకు 2000 రూపాయలు, వేరుశనగ పంటకు 560 రూపాయలు, వరి పంటకు 84 రూపాయలు, కంది పంటకు 36 రూపాయలు, జొన్న పంటకు 38 రూపాయలు ప్రీమియం చెల్లించి మీసేవ కేంద్రాల్లో పంట బీమా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, విహెచ్ఎ ధరణి, వి ఏ ఏ రాజు నాయక్, గ్రామ రైతులు , పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమం అయినప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణను అత్యంత జాగ్రత్తగా చేయాల్సి ఉంటుందని తెలిపారు. షామియానా, ఆహ్వాన పత్రికల ముద్రణ తదితర ఏర్పాట్లతో పాటు ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లను చూసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని కర్నూలు ఆర్డీవో ను ఆదేశించారు. కర్నూలు ఆర్డీఓ తో సమన్వయం చేసుకొని కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కర్నూలు రూరల్, అర్బన్, కల్లూరు తహసిల్దార్ లను ఆదేశించారు.. అన్ని శాఖల నుండి ప్రభుత్వ పథకాల వివరాలను తీసుకొని ప్రసంగం తయారు చేయాలని, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాట్లను చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు.. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 45 నిమిషాల లోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. బ్యారికేడింగ్ వంటి ఏర్పాట్లతో పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ను వేడుకలకు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు...జాతీయ పతాకావిష్కరణ, పరేడ్ నిర్వహణకు పోలీస్ శాఖ ఏర్పాట్లను చేయాలన్నారు..పెరేడ్ గ్రౌండ్స్ లో త్రాగు నీటి ఏర్పాట్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని డీఎంఎచ్ఓ ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ఆగస్టు 10 వ తేదీ లోపు వ పేర్లను డిఆర్ఓ కు పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డిఆర్డిఎ, డ్వామా, హౌసింగ్, వ్యవసాయ శాఖ, డిఎంహెచ్ఓ, సర్వ శిక్ష అభియాన్, ఇరిగేషన్, అటవీ శాఖ,



పోలీస్, డిటిసి, డిఎస్ఓ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు... అదే విధంగా ఐసిడిఎస్ పిడి, సమాచార శాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఉద్యాన వన శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఏపీఎంఐపి, డిఎస్ఓ, అగ్నిమాపక శాఖ, విభిన్న ప్రతిభావంతుల శాఖ, ఈడి ఎస్సి కార్పొరేషన్, ఈడి బీసీ కార్పొరేషన్, మైనారిటీ సంక్షేమ శాఖ లు ప్రభుత్వ పథకాల అమలును ప్రతిబింబిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దీబగుంట్ల సొసైటీ చైర్మన్ సలిపెల ఓబుల రెడ్డి ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల స్థానిక రైతు నగరం నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ గురుదత్త గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు దీబగుంట్ల సొసైటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సలిపెల ఓబుల రెడ్డి ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభ కు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జూలేపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సలిపెల ఓబుల రెడ్డి ఈరోజు దీబగుంట్ల సొసైటీ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా వారికి మరియు డైరెక్టర్లు పుండరీకాక్ష రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు . వీరు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చాలా కృషి చేశారని వారి కృషినీ పార్టీ గమనించి వారికి సుమిచిత స్థానం కల్పించడం జరిగింది అన్నారు . అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రజలకు నిబద్ధతతో సేవ చేయాలన్నారు . పదవిని బాధ్యతగా స్వీకరించి రైతులకు అవసరమైన సేవలను అందించాలన్నారు . సొసైటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చుకొని వ్యవసాయపరంగా రైతులకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు అలాగే కమిటీ సభ్యులు అధికారులు సమన్వయంతో పనిచేసి రైతు సంక్షేమం కోసం పారదర్శకమైన నిర్ణయాలను తీసుకోవాలని మంత్రి ఫరూక్ సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , ఉర్దూ డిఐ అస్మద్దీన్ , కేసీ కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ , కొట్టాల శివ నాగిరెడ్డి , మాజీ సోసెట్ చైర్మన్ ఒంటి వెలగల భాస్కర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ద్వారా వీరారెడ్డి , గోస్పాడు సొసైటీ అధ్యక్షులు వీరేంద్రసింహారెడ్డి , జూలేపల్లి టిడిపి నాయకులు చిన్న సుబ్బారావు , రవి , మూడువేల సుదర్శన్ రెడ్డి , నీటి సంఘాల ప్రెసిడెంట్ మాజీ ఎంపిటిసి ముడివేల భాస్కర్ రెడ్డి , డి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ"





## హామీల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ప్రశ్నించాలి
## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, 2వ వార్డు కౌన్సిలర్ గడిగే అంపమ్మ

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూలై 29 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 1వ, 2వ వార్డుల్లో తెరుబజార్ ప్రాంతంలో "చంద్రబాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ" అనే చైతన్యాత్మక ప్రచార కార్యక్రమం పార్టీ పట్టణ అధ్యక్షుడు, 1వ వార్డు కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప, 2వ వార్డు కౌన్సిలర్ గడిగే అంపమ్మ,2వ వార్డ్ ఇంచార్జ్ గడిగే చంద్ర గార్ల ఆధ్వర్యంలో నిర్వహించబడింది స్థానిక ప్రజలకు కూటమి ప్రభుత్వ హామీల తాలూకూ వాస్తవ పరిస్థితిని వివరిస్తూ క్యూఆర్ కోడ్ల ద్వారా ప్రజలకు ఆ హామీలపై అమలు స్థితి, సమాచారాన్ని అందజేశారు. కూటమి ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చిన కూటమి టీడీపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకునేందుకు అనేక మార్గాల్లో విశేష ప్రయత్నాలు చేసింది. "నేతన్న నేస్తం" వంటి పథకాలు అమలు చేసి, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించారు. ఈ పథకం ద్వారా ప్రతి అర్హత కలిగిన చేనేత కుటుంబానికి రూ.24,000 చొప్పున సంవత్సరానికి నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. ప్రభుత్వ సహకారం కారణంగా ముడిసరుకు అందుబాటులోకి వచ్చింది, ఉత్పత్తులకు మార్కెట్ లభించింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అన్ని సంక్షేమ పథకాలు నేరుగా చేనేత కుటుంబాల దాకా చేరేలా చేసారు. పారదర్శక పాలనతో నేతన్నలు ప్రభుత్వంపై నమ్మకంతో ముందుకు సాగారు. చేనేత వస్త్రాల కొనుగోళ్లను ప్రభుత్వం ప్రోత్సహించి, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వీటి వినియోగాన్ని పెంచింది. అంతేకాక, ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చి, చేనేత ఉత్పత్తులకు దేశవ్యాప్తంగా మార్కెట్ అందేలా చేశారు. మొత్తంగా గత జగన్ పాలనలో చేనేత జీవనోపాధికి బలమైన మద్దతు లభించింది. ఇక తాజాగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం, ఎన్నికల సమయంలో చేనేత రంగానికి వాగ్దానాలు చేసినప్పటికీ, అధికారంలోకి వచ్చాక మొదటి నుంచే మోసపూరిత ధోరణిని అవలంబిస్తోంది. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులైనా "నేతన్న నేస్తం" వంటి పథకాలపై ఎటువంటి ప్రకటన చేయలేదు. గతంలో అమలైన పథకాల్ని సమీక్షిస్తున్న పేరుతో నిలిపివేసింది. నేతన్నల ఖాతాల్లో వేసిన నగదు నిలిపివేయడం ద్వారా వారి కుటుంబాల జీవనాధారం గందరగోళానికి గురైంది. ఎన్నికల ముందు తాము తీసుకువస్తామని చెప్పిన ప్రత్యేక పథకాల గురించి ప్రభుత్వం నోరు మెదపకపోవడం వల్ల నేతన్నలు తీవ్ర నిరాశలో ఉన్నారు. మార్కెట్ లింకేజీలు, ముడిసరుకు సబ్సిడీలు, ఉత్పత్తులకు ఆర్డర్లు వంటి అంశాల్లో కొత్త ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకేసిన సూచనలు కనిపించడం లేదు. పథకాలు అమలుకాని స్థితిలో చేనేత రంగం తిరిగి మగ్గిపోవడం ప్రారంభమైంది. నిరుద్యోగులకు నెలకు ?3,000 భృతి, ప్రతి కుటుంబానికి ఉద్యోగం లేదా ఆర్థిక సహాయం, రైతులకు పెట్టుబడి సాయం, మహిళలకు ఆర్థిక స్వావలంబన పథకాలు, ఆరోగ్య బీమా, విద్యార్థులకు పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ముఖ్యమైన హామీలన్నీ మోసంగా మిగిలిపోయినట్లు ప్రజలకు వివరించారు. ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేతులెత్తేసినట్టుగా "తల్లికి వందనం" అనే ఒక్క పథకాన్ని మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ అదికూడా తుతూ మంత్రంగా 2 లక్షల తల్లులకు కొత్త పెట్టి ఇచ్చి మిగతా అన్నీ బాకీ పెట్టిందని అన్నారు. "సూపర్ సిక్స్" పేరుతో కొత్తగా కొన్ని పథకాల పేర్లు చెబుతున్నా, వాటిపై స్పష్టత లేకపోవడమే కాకుండా, అమలు జరగక ముందే ప్రచారమే ఎక్కువైపోయిందని వారు విమర్శించారు. ఇదే సమయంలో, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నిదర్శనంగా చూపిస్తూ, ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి, ప్రజల సంక్షేమానికి నిదర్శనంగా నిలిచారని గుర్తుచేశారు. కరోనా మహమ్మారి, ఆర్థిక బలహీనతలు ఉన్నప్పటికీ %-% రైతు భరోసా, అమ్మ ఒడి, నవరత్నాలు, హౌసింగ్, ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన వంటి పథకాల అమలులో జగన్ గారు అసమాన నాయకత్వాన్ని చూపారని కొనియాడారు. ప్రశ్నించే స్వరం వినిపించిన ప్రతీసారి, అక్రమ కేసులతో వేధించడమే ఇప్పుడు చంద్రబాబు గారి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంగా తయారైందని నాయకులు మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలది ప్రశ్నించే హక్కు అయినా, ఆ హక్కును అణిచివేసే తీరుతో ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తోందని అన్నారు. ఇదొక ప్రమాదకర ధోరణిగా పేర్కొన్నారు. ప్రజల చేతిలో ఓటు ఒక ఆయుధం అని, వచ్చే కాలంలో ఈ మోసపు కూటమికి తగిన బుద్ధి చెబుతారని నాయకులు స్పష్టం చేశారు. ఓట్ల కోసం హామీల వర్షం కురిపించిన చంద్రబాబు ప్రభుత్వం, ఏడాది కాలంగా వాటిని పూర్తిగా విస్మరించడం ప్రజల్ని మోసం చేసిన ఘోర ఉదాహరణగా చరిత్రలో నిలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మరింత చైతన్యవంతంగా స్పందించి, తాము పొందే హక్కులపై గళం వినిపించాల్సిన సమయం ఇదే అని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలు నిజాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతీ ఇంటికి, ప్రతీ వీధికి ఈ మోసాల వాస్తవాన్ని తీసుకెళ్లే పనిలో తమ పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ,జిల్లా సంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రుద్రాక్షల బజారి,అంగన్వాడి విభాగ జిల్లా కార్యదర్శి జి.సావిత్రమ్మ,జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు కె.జి.నాగరాజు,జిల్లా ఐటి విభాగ ప్రధాన కార్యదర్శి బండ రాజశేఖర్,నియోజకవర్గ ఐటి సెల్ అధ్యక్షులు సోమేశ్, పట్టణ ఉపాధ్యక్షులు బి.బజారి రెడ్డి,పట్టణ కార్యదర్శులు గుర్వ మాభాష, జెరుబండి రఘువీర,మద్దిలేటి,కార్యవర్గ సభ్యులు నాగరాజు,పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షులు కనికే నాగేంద్ర,పట్టణ మైనారిటీ అధ్యక్షులు ముల్ల రసూల్, పట్టణ మహిళ అధ్యక్షురాలు లతారెడ్డి,పట్టణ వాలెంటీర్ విభాగ అధ్యక్షులు గొల్ల వీరేష్,పట్టణ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి,జాతీయ కుర్ని యువసేన జిల్లా అధ్యక్షులు మాచాని రఘు,18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్,29వ వార్డు ఇంచార్జ్ పామయ్య,25వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కాకర్ల నాగరాజు, ఇబ్రహీం,నరసింహులు, నాయకులు, మహిళా శ్రేణులు, యువజన విభాగం కార్యకర్తలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. త్వరలోనే ప్రతి వార్డులో ఇదే తరహా చైతన్య కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పార్టీ నాయకులు ప్రకటించారు.

# ఎస్సీ హాస్టల్ అకస్మాత్తుగా తనిఖీ చేసిన హాస్టల్ కు మీ వార్డెన్ కు మంచి పేరు తెప్పించాలని విద్యార్థులకు చెప్పారు ఏ ఎస్ డబ్ల్యూ ఓ లీలావతి



కోడుమూరు పల్లె వెలుగు జూలై 29 కర్నూలు జిల్లా కోడుమూరు నియోజవర్గంలో సి.బెళగల్ ఎస్సీ హాస్టల్ లో తనిఖీ చేసిన ఏ ఎస్ డబ్ల్యూ ఓ లీలావతి అకస్మాత్తుగా తనిఖీ చేశారు పిల్లలకి సరైన భోజనం అందించాలని వార్డెన్లకు చెప్పారు అదేవిధంగా విద్యార్థులు 200 మంది ట్రంకు పెట్టెలు పంపిణీ చేశారు విద్యార్థులకు క్లాసులో తప్పకుండా స్కూలుకు పోవాలని విద్యార్థులకు తెలియజేశారు హాస్టల్ కు మంచి పేరు తేవాలని టెన్త్ క్లాస్ విద్యార్థులకు చెప్పారు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని వార్డెన్ భాస్కర్ కు ఏ ఎస్ డబ్ల్యూ ఓ లీలావతి, తెలిపారు

# వన్యప్రాణుల సంరక్షణ మనఅందరి బాధ్యత.. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాజిర్ ఝా..




మహానంది, పల్లె వెలుగు అడవులను కాపాడడం, వన్యప్రాణులను రక్షించడం అందరి బాధ్యత అని నంద్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాజిర్ ఝా,మహానంది డీఆర్డీ హైమావతిలు పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా మహానంది మండలం తిమ్మాపురం మోడల్ స్కూల్, మహానందిలోని గిరిజన, రామకృష్ణ, వివేకానంద పాఠశాలల విద్యార్థులచే అడవుల సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా డిఆర్ఓ, ఎస్ ఏ రైటింగ్ విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అడవిలోని విలువైన సంపదను నాశనం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అడవి జంతువులను వేటాడకూడదని, వాటిని సంరక్షించాలన్నారు. పర్యావరణం బాగుండాలంటే చెట్లను పెంచడం,పరిరక్షణతోనే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమని,అడవులు ఉంటేనే మానవాళికి మనుగడ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీర్ బాషా, ఉపాధ్యాయులు మౌనిక, ఆసిఫా భాను, సుకన్య శ్రీకళారెడ్డి, రమణయ్య,హనుమంతరావు, వేంకటేశ్వర్లు, రుగ్మాంగదరెడ్డి, అటవీ శాఖ అధికారులు రామకృష్ణ, నాగేంద్ర, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి బీసీ లు అన్న బీసీ విద్యార్థులు అన్న చిన్న చూపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు వడ్డించే మెనూ సక్రమంగా నిర్వహించట్లేదని నీళ్ల చారు రసంతో సరిపెడుతున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి హాస్టల్లో పాఠశాలల్లో వసతులు కరువయ్యాయని కనీసం విద్యార్థులకు భోజన సదుపాయాలు సక్రమంగా లేవన్నారు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు నీళ్ల సారు రసంతో సరిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత వైసిపి ప్రభుత్వం లో హాస్టల్స్ స్కూల్స్ చాలా మంచి స్థాయిలో అంటే కూటమి ప్రభుత్వంలో హాస్టలను అధోగతి పాలు చేశారని విమర్శించారు వైసీపీ ప్రభుత్వంలో



రాష్ట్రంలో 3700 సంక్షేమ హాస్టల్లో నాడు నేడు ద్వారా అభివృద్ధి చేశామన్నారు మంచి భోజనం సక్రమమైన వసతులు కల్పించడం జరిగింది కూటమి ప్రభుత్వం లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారని విమర్శించారు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు ప్రజా సంక్షేమం పక్కనపెట్టి అక్రమ అరెస్టులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారూ

బీసీ విద్యార్థులకు మంచి భోజనం మంచి వసతులు కల్పించే వరకు పోరాటం చేస్తా ము రాఘవేంద్ర నాయుడు బీసీ సెల్ కర్నూలు జిల్లాఅధ్యక్షులు

# కార్యాలయంలోని ఏడో అంతస్తు నుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

మహారాష్ట్రలోని పుణేలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కార్యాలయ సమావేశం నుంచి మధ్యలోనే బయటకు వచ్చి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం, నాసిక్‌కు చెందిన 23 ఏళ్ల పీయూష్ అశోక్ కవాడే పుణేలోని హింజేవాడి ఐటీ పార్కులోని ఒక కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఉదయం కార్యాలయానికి వచ్చిన అతడు కంపెనీ సమావేశానికి హాజరయ్యాడు. మధ్యలో అస్వస్థతగా ఉందని చెప్పి సమావేశం నుంచి బయటకు వచ్చాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే భవనం ఏడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

కార్యాలయ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. మృతుడి వద్ద పోలీసులు సూసైడ్ నోట్‌ను గుర్తించారు. "నేను జీవితంలో విఫలమయ్యాను. నన్ను క్షమించండి. మీకు కొడుకుగా ఉండేందుకు నేను అర్హుడిని కాదు" అని కుటుంబ సభ్యులను ఉద్దేశించి లేఖ రాసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల నూతన కమిటీ ఎన్నిక

**పోరుమామిళ్ల మండలం జులై 29 పల్లె వెలుగు** సుబ్బరాయుడు మృతికి ఆర్ఎంపి డాక్టర్ల బృందం ఘన నివాళి

పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల సమావేశం కాసుల గురు ప్రసాద్ హాస్పిటల్ లో బాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించడం ఆర్ఎంపీ డాక్టర్ల జిల్లా అధ్యక్షులు పాపన్న రాయల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నారాయణ పొద్దుటూరు అధ్యక్షులు బాలాజీలు, ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీ డాక్టర్ ల పైన రకరకాల కారణాలతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు అలాగే ప్రతి హాస్పటల్ లో ఆర్ఎంపీ డాక్టర్లు సర్టిఫికెట్లు రెన్యువల్ చేసుకోవడం జరిగినది మరికొన్ని హాస్పిటల్లో జరగక చిన్నపాటి రక్త పరీక్ష పరికరాలు పెట్టుకుంటే వాటిపైన మరో రకంగా సమస్యలు సృష్టించడం. ఈ విధంగా ఆర్ఎంపీ డాక్టర్లు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి కనుక ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎక్కువగా రావడం అరా కొర్ర డబ్బులు ఇవ్వడం ఇలాంటి సమస్యలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉన్నదని, ఇంటి అద్దెలో కరెంటు బిల్లులు, పిల్లల చదువులకు చదివించుకోలేక ఉట్టికి స్వర్గానికి లేని విధంగా ఆరోగ్య వైద్యులు ఉన్నారని వారన్నారు. ఒక వారం వ్యవధిలో పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ శేట్టెం సుబ్బరాయుడు కుటుంబ సమస్యలు అధికమై హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది ఈ విధంగా జిల్లా కూడా అనేక ప్రాంతాలలో ఈ విధంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదు, ఆయా ప్రాంతాల్లోని కొంతమంది వ్యక్తులు కక్షపూరితమైన ధోరణితో ఆర్ఎంపీ డాక్టర్లను వేధించవద్దని జిల్లా ప్రజానీకానికి వైద్యం తెలియజేయడం జరిగింది.



ఆర్ఎంపి వైద్యుడు ఒక ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలో ఉన్న జలుబు దగ్గు, జ్వరము ఒళ్ళు నొప్పులు లాంటి సమస్యల కోసం ప్రజలు ఏ సమయంలో పిలిచిన వచ్చి వారి సమస్యలను పరిష్కారం చేయడంలో జిల్లాలో ముందు వరుసలో ఉన్నారని ఆర్ఎంపీ వైద్యులే వారన్నారు అనంతరం మండల నూతన అధ్యక్షులుగా చెన్నకేశవులు, ఉపాధ్యక్షులుగా బాలయ్యను, కోశాధికారి గురు ప్రసాద్, తో పాటు 14 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . కంబయ్య, శివారెడ్డి, సుధాకర్, దుర్గ భవాని, రమేష్, షేక్ నజీర్ భాష, నాయబ్, చెన్నయ్య, సోనీ, హుస్సేన్ బేగ్, గురు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం విద్యార్థినికి మూడు బంగారు పతకాలు..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన విశ్రాంత మిలటరీ అధికారి గుండ్రాతి బాల నరసింహులు గౌడు, అనూష దంపతుల కూతురు గుండ్రాతి శ్రీ విద్య మూడు బంగారు పథకాలు సాధించింది. ఈమె ఈనెల 24వ తేదీన విజయవాడలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన 57వ స్నాతకోత్సవంలో భాగంగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, మాస్టర్స్ డిగ్రీ అండ్ గోల్డ్ మెడల్ (డాక్టర్ సుబ్బారెడ్డి ఐఏఎస్ గోల్డ్ మెడల్, మండవ వెంకటరామయ్య గోల్డ్ మెడల్, వెంకట నరసమ్మ గోల్డ్ మెడల్ పేర్లతో ఉన్న) మూడు బంగారు పతకాలను అందుకున్నారు. ఈమె తిరుపతిలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని తిరుపతి వేంకటేశ్వర యూనివర్సిటీలో జెనటిక్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ భాగంలో ఎమ్మెస్సీ( ఏజీ)పూర్తి చేసింది. శ్రీవిద్య అత్యధిక పాయింట్లు ( ఓ. జీ . పీ.ఏ) సాధించారు. మూడు బంగారు పతకాలు సాధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో ప్రముఖుల పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ ప్రిజన్స్ అంజనీ కుమార్, కర్నూలు, నంద్యాల జిల్లాల విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట పోలీస్ శాఖ దిగువ శ్రేణి ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## కొత్తపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### చిరు సంచుల పథకం క్రింద రైతులకు ఉచితంగా యల్.ఆర్.జి.52 రకం కంది విత్తనాలు ప్యాకెట్లు పంపిణీ.

### మొక్క జొన్న పంట ను పరిశీలించి రైతులకు తగు సలహాలు ,సూచనలు,అందించిన మండల వ్యవసాయ అధికారి.మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి



**ముద్దనూరు జులై 29 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.రైతు సేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాగు చేసిన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి చిరు సంచులు పథకం క్రింద గ్రామంలో రైతులకు యల్.ఆర్.జి.52 రకం కంది విత్తనాల ప్యాకెట్లను గ్రామ సర్పంచ్ ఆర్.అరుణమ్మ మరియు బిజెపి నాయకుడు బి. చంద్ర మోహన్ రెడ్డి సమక్షంలో వారి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.బయోమెట్రిక్ పద్దతిలో అర్హత కలిగిన రైతులకు కంది విత్తనాలు 4 కిలోల ప్యాకెట్లను ఉచితంగా అందించినట్లు తెలిపారు.తదుపరి రైతు మేడగం రామ మోహన్ రెడ్డి సాగు చేసిన మొక్క జొన్న పంటను పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు.అవసరం మేరకే రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు వాడుకోవాలి అన్నారు.రైతులు విత్తనాలు,ఎరువులు ,పురుగుమందులు కొన్నపుడు,తప్పనిసరిగా నగదు బిల్లు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ఐ. సుచరిత, కన్న, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు .

## విద్యాశాఖ నిబంధనలు పాటించని ఎస్ ఎస్ వి, వికాస్ హై స్కూల్ లపై చర్యలు తీసుకోవడంలో జిల్లా మండల విద్యాశాఖ అధికారులు విఫలం



**ప్రొద్దుటూరు జూలై 29 పల్లె వెలుగు** ప్రొద్దుటూరు పట్టణంలోని గాంధీ రోడ్ లోని ఆర్ట్స్ కళాశాల రోడ్డు యందు ఒక ఇంటి నందు ఎస్ఎస్వి పాఠశాలను నిర్వహిస్తూ విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించకుండా అధిక ఫీజులే ధ్యేయంగా పాఠశాల అభివృద్ధి చెప్పకుండా క్వాలిఫై టీచర్లను ఏర్పాటు చేయకుండా నాణ్యతతో కూడిన అభ్యాసాన్ని విద్యార్థులకు అందించడంలో ఈ పాఠశాల పూర్తిగా విఫలం చెందింది అలాగే ప్రొద్దుటూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వెనుకల వైపు ఉన్న వికాస్ పాఠశాల యాజమాన్యం ఒక అపార్ట్మెంట్లో స్కూలు నిర్వహించడం జరుగుతా ఉంది అలాగే ఒకచోట గుర్తింపు పొంది మూడు క్యాంపస్లో నడపడం జరుపుతోంది ఇది ఎంతవరకు సబబుని విద్యాశాఖ అధికారులు గ్రహించిన పాపాన పోలేదు ఈ విధంగా చూసుకుంటే కడప జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారులకు మండల విద్యాశాఖ అధికారులకు ఎంతమాములు వస్తుందో ఆ పాఠశాల నుండి అనే అనుమానాలు కలుగుతున్నాయి విద్యార్థులను యంత్రాలుగా తయారు చేస్తున్నారు తప్పనిస్తే విద్యాభ్యాసకులుగా తయారు చేయడంలో ఇటువంటి పాఠశాలలో పూర్తిగా విఫలం అయ్యాయని కనీస వసతులు గాని కనీస సదుపాయాలు గాని లేకుండా విద్యా హక్కు చట్ట ప్రకారం నిబంధనలు పాటించకుండా ప్రభుత్వ జీవోలను ఇంప్లిమెంట్ చేయకుండా ఒకటి 42 29 జీవోలను అమలుపరచడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు దీనిపై జిల్లా కలెక్టర్ గారు దృష్టి సారించి అధికారులపై కనీస వసతులు కల్పించని ఇటువంటి పాఠశాలను కట్టడి చేసి విద్యార్థులకు నాణ్యతతో కూడిన పాఠశాలను ప్రైవేటు యాజమాన్యాలు నెలకొల్పేందుకు కృషి చేయాలని ప్రొద్దుటూరు ప్రజలు కోరుతున్నారు

## కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యకమంలో కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**కోడుమూరు పల్లె వెలుగు జూలై29** ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి, వివరించడం జరిగింది.అనంతరం ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ప్రజల నుంచి సమస్యలను స్వీకరించడం జరిగింది.సూపర్ సిక్స్ పథకాలతో సహా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమ,అభివృద్ధిపథంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ గ్రామంలో తల్లికి వందనం ద్వారా 553ి13000=7,189,000 రావడం వల్ల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు మంత్రివర్యులు నారలోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు..అలాగే అప్పుడు టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడే జరిగిన సీసీ రోడ్ డ్రైనేజీ కాలువలు వేశారు తర్వాత ఏమి జరగలేదని ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 400 %ప్తీం% సీసీ రోడ్లు,150 %ప్తీం% డ్రైనేజీ కాలువలు వేసారనీ ఇంకా 400 %ప్తీం% సీసీ రోడ్లు చేస్తున్నారని ఇందుకు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు మంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కి,కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్,టీడీపి నాయకులు, కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు ,బూత్ ఇన్చార్జి లు ,యూనిట్ ఇన్చార్జి లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..



## బొందలకుంట రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉచితంగా కంది మినికిట్స్ పంపిణీ

### కంది మినికిట్స్ ను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ మరియు యమ్.పి.టి.సి.మెంబర్.



**ముద్దనూరు జూలై 29 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని బొందలకుంట రైతు సేవా కేంద్రంలో దీనే పల్లి,బొందలకుంట,అరవేటిపల్లె, బడుగువారిపల్లె ,గ్రామ రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం క్రింద ఉచితంగా యల్.ఆర్.జి.52 కంది మినికిట్స్ ను గ్రామ సర్పంచ్ తాటి.బసవయ్య మరియు యమ్.పి.టి.సి.మెంబర్ యన్.వెంకట సుబ్బయ్య చేతుల మీదుగా కందులు,జొన్నలు, ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ శాఖ తరుపున కందులు,జొన్నలు, మినుములు,రాగి విత్తనాలను బయోమెట్రిక్ పద్దతిలో డీ క్రిష్ యాప్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రైతులు విత్తనాలు తమ పొలములో సాగు చేసి పంట నమోదు చేయించుకోవాలి అన్నారు.విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ రోజు రైతు సేవా కేంద్రం పరిధిలో 65 మంది రైతులకు మినికిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఒకొక్క రైతుకు ఒక్కొక్క కిట్ చొప్పున 4 కిలోలను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ కన్న, పకృతి వ్యవసాయ సిబ్బంది ముని భూపాలుడు,శ్రీదేవి, రమణయ్య,యమున మరియు గ్రామ రైతులు పాల్గోన్నారు.



# శ్రీశైలం డ్యామ్ కు భారీగా వరద

### గంట గంటకు పెరుగుతున్న వరద ఉధృతి

### 7 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేత

### నిండుకుండలా శ్రీశైల జలాశయం

**పల్లె వెలుగు శ్రీశైలం ప్రాజెక్ట్.....** నంద్యాల జిల్లా శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద ఈ సీజన్లో ఇది రెండవసారి శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు 10 అడుగుల మేర ఎత్తివేశారు డ్యామ్ గేట్ల పై నుంచి కృష్ణమ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులు పెడుతుంది డ్యామ్ 7 రేడియల్ క్రస్ట్ గేట్లు ద్వారా 1 లక్ష 90 వేల 099 క్యూసెక్కుల వరదనీరు దిగువ నాగార్జునసాగర్ కు డ్యామ్ అధికారులు విడుదల చేస్తున్నారు అయితే ఎగువ పరీవాహక ప్రాంతాలైన జూరాల నుంచి 1లక్ష 46 వేల 459 క్యూసెక్కుల వరదనీరు సుంకేసుల నుంచి 1లక్ష 22 వేల 326 క్యూసెక్కుల వరదనీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది దీనితో వరద ఉదృతి కొనసాగుతుండటంతో జలాశయం 7 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లోగా 2 లక్ష 68 వేల 785 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 2 లక్ష 55 వేల 811 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్దాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.90 అడుగులగా ఉంది పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203.8907 టీఎంసీలుగా నమోదైంది శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుండి ఇదే విధంగా శ్రీశైల జలాశయానికి వరద కొనసాగితే మరో రెండు ట్రస్ట్ గేట్లు ఎత్తే యోచనలో అధికారులు ఉన్నారు....



# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే ఖబర్దార్.

**ఆదోని ఐ టీడీపీ నాయకులు విరుపాక్షిని హెచ్చరించిన బిజెపి కొండయ్య**

**కూటమినేతలంతా కలిసే ఉన్నాం.**

**ఆయనొక్కడే తేడా.**

**గణేకల్లు గ్రామంలో బిజెపి బలపడుతోందని కుట్రలు పన్నుతున్న ఐ టీడీపీ నేత.**

**ఎమ్మెల్యే పార్థసారధి ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి కొరకు సీసీ రోడ్లు,డ్రైనేజీలు నిర్మించాం.**

**అభివృద్ధికి ఆటంకం ఐటీడీపీ నాయకులు విరూపాక్షి.**

**ప్రతి దాంట్లో వేలు పెట్టడం ఆయన నైజం.**

ఆదోని పల్లె వెలుగు జూలై 29 ఆదోని మండలం గణేకల్లు గ్రామ బుక్ కీపర్ గా పనిచేస్తున్న నాగవేణిని కొనసాగించాలని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసిన విషయం అందరికీ తెలిసిన విషయమే. అయితే పాదుపు మహిళలలో బిజెపి నాయకుని భార్య ఉందని, ఐటీడీపీ ఆదోని మండల అధ్యక్షులు విరూపాక్షి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దీనిని సహించేది లేదని బిజెపి నాయకులు కొండయ్య అన్నారు. మంగళవారం ఆదోని లోని భీమాస్ హోటల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు.పార్టీలకతీతంగా టిడిపి, బిజెపి, సిపిఎం, వైసీపీ, పార్టీల కుటుంబాలకు చెందిన మహిళలు ఆ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎందుకంటే గత 18 సంవత్సరాలుగా నాగవేణి గణేకల్లు గ్రామంలో గ్రామ పాదుపు మహిళల అభివృద్ధి కోసం పనిచేశారు కాబట్టి గ్రామంలోని పాదుపు మహిళా లీడర్లు, పాదుపు సంఘం సభ్యులు పార్టీలకతీతంగా మహిళలు పాల్గొనడం జరిగింది. అయితే దీనిని అదునుగా తీసుకున్న ఐటిడిపి ఆదోని మండల అధ్యక్షులు విరూపాక్షి, గతంలో బిజెపి నాయకులకు 20 లక్షల సిసి రోడ్లు,డ్రైనేజీ కాంట్రాక్టు ఇచ్చారని, మిడ్ డే మీల్స్ కూడా బిజెపి నాయకులకు ఇచ్చారని వై బిజెపి ముసుగులో ధర్నాలో పాల్గొన్నారని విరూపాక్షి పదేపదే సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇది చాలా తప్పుడు పద్ధతి అని కొండయ్య తెలిపారు. ఆ కార్యక్రమంలో ఏమైనా పార్టీల జెండాలు పట్టుకొని ధర్నా చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు మరలా మరలా చేస్తే సహించేది లేదని ఆయన మండిపడ్డారు. సిపిఎం,టిడిపి, వైసిపి,జనసేన పార్టీలకు చెందిన తదితరులు కూడా హాజరయ్యారని, కేవలం బిజెపి నాయకుల భార్యలు మాత్రమే హాజరైనట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని బిజెపి నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండయ్య, చిన్న కొండయ్య, వై వీరేష్, దేవయ్య, నరసింహులు, తిమ్మప్ప, చిన్న, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల జిల్లా కేంద్రంలో ఆగస్టు 4,5,6 తేదీల్లో జరిగే పిడిఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని కోరుతూ కడప నగరంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గోడ పత్రికలు ఆవిష్కరణ



కడప జూలై 29 పల్లె వెలుగు ఆగస్టు నెలలో 4,5, 6,తేదీలలో నంద్యాల జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని వాటిని తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కడప నగరంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ... నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు పిడిఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థిని విద్యార్థులు, యువత హాజరవుతున్నట్లు,ఈ క్లాసుల కు యూనివర్సిటీ ప్రొఫెసర్లు మాజీ పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై, విద్యారంగ సమస్యలపై ఈ క్లాసులలో, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగే క్లాసులను, జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో %బణబాఖ% జిల్లా నగర నాయకులు వసుంధర, భార్గవి, హర్షిణి, రాణి, కార్తీక్, సాయి, మహేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, కిరణ్, అబ్బుల్లా, కరీం బాషా, రఫీ, నాగేంద్ర, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయండి.

**సంబంధిత అధికారులను ఆదేశించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.**



ఆదోని పల్లె వెలుగు జూలై 29 రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన సౌకర్యం కల్పించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ ఆదోని పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయం సమీపంలో ప్రతిపాదిత రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని సందర్శించి, రైల్వే, మున్సిపల్, ఆర్ %ఠ% బి, విద్యుత్ విభాగాల ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి కావడంతో పట్టణ ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు సౌకర్యం కలుగుతుంది. అందుకే స్థల సేకరణ, ప్లానింగ్, నిర్మాణ సంబంధిత అన్ని పనులను సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఆర్ %ఠ% బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాథ రెడ్డి, రైల్వే ఇంజనీర్లు కనకదుర్గారావు, సత్యనారాయణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ వేణు సూర్య, మున్సిపల్ ఇంజనీర్ గోపీనాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపేవారు తస్మాత్ జాగ్రత్త...

**మద్యం సేవించి వాహనం నడిపిన ట్రావెల్స్ బస్సు డ్రైవర్ కు 7 రోజుల శిక్ష... ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 29 పల్లె వెలుగు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సూచనలతో ఆళ్లగడ్డ పట్టణ సిఐ యుగంధర్ సోమవారం నాడు అనగా 28 తేదిన రాత్రి జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా నంద్యాల వైపు నుండి కడప వైపు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ ను చెక్ చెయ్యగా మద్యం సేవించి వాహనాన్ని నడుపుతున్నట్లు ఋజువు కావడంతో ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి మంగళవారం నాడు ఆళ్లగడ్డ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా బస్సు డ్రైవర్ అయిన కె. దుర్గాప్రసాద్, సత్యనారాయణ కాలనీ, గుడివాడ టౌన్ సంబంధించిన వ్యక్తికి 7 రోజుల రిమాండ్ విధించగా పోలీస్ సిబ్బంది నంద్యాల సబ్ జైలుకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి కె ప్రమోద్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు పాలు కావడమే కాకుండా ... ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే మీకుటుంబం నష్టపోవడమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో నెట్టె అవకాశం ఉంటుంది. మద్యం సేవించి వాహనం నడిపితే కొన్నిసార్లు మీ లైసెన్స్ కూడా రద్దు అయ్యే అవకాశం ఉందని కనుక మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు జూలై 29 పల్లె వెలుగు స్థానిక : ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు గుర్తుతెలియని వ్యక్తి ఎర్రగుంట్ల పరిధిలో రైలు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని మార్చురీ నందు ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు గడిచిన బంధువులు ఎవరు లేకపోవడంతో ఎర్రగుంట్ల రైల్వే పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం 05:30 లకు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్,పవన్ సాయి మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచిన లివరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

# ప్రభుత్వ అనుమతులు లేని ప్రీ స్కూల్స్ ను రద్దు చేయాలి....

**విచ్చలవిడిగా నడుస్తున్న ప్రీ స్కూల్స్ పై చర్యలు తీసుకోని కడప జిల్లా విద్యాశాఖ అధికారి...**

**జిల్లాలోని ఆయా మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం...**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**



కడప ఇన్సార్ట్ జూలై 29 పల్లె వెలుగు స్థానిక కడప నగరంలోని రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి కార్యాలయంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఏడి విజయ్ కుమార్ గారికి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, కడప జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని ప్రీ స్కూల్స్ ను సంపాదం చేసే ఇక్లల్లో అపార్ట్మెంట్లలో ఎక్కడబడితే అక్కడ ఏర్పాటు చేసుకొని ఎల్కేజీ,యూకేజీ ,నర్సరీ తరగతులు నిర్వహిస్తూ ధనార్జనే ధ్యేయంగా చేసుకొని బుక్స్ ఫీజు 1000 రూపాయలు రాబడుతూ స్కూల్ ఫీజు 20వేల నుండి 30 వేల వరకు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు, ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులకు మండల విద్యాశాఖ కు తెలియపరచినప్పటికీ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, వీటన్నిటిపై రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆర్ జె డి గారు చొరవ చూపి జిల్లా విద్యాశాఖ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని ప్రీ స్కూల్స్ ను మూసివేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు లింగమయ్య నాయక్ పాల్గొన్నారు...

# రానున్న ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం.. మాజీ ఎమ్మెల్యే గంగుల



ఆళ్లగడ్డ ప్రతినిధిజూలై 29 పల్లె వెలుగు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మసీదు వీధిలో మంగళవారం సాయంత్రం బాబు షూరిటీ బిమోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డితో పాటు వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కులూరు నరసింహారెడ్డి, కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అలవికాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిన విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈరోజు తాము ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లినప్పుడు మహిళలను తాము కొన్ని విషయాలు అడగడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారికి నెలకు 1500 చొప్పున ఇస్తామని ప్రకటించడం జరిగిందని, దీని గురించి ప్రశ్నించగా తమకు రాలేదని సమాధానం ఇచ్చారన్నారు. అలాగే 45 సంవత్సరాల లోపు వయస్సున్న మహిళలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 18 వేల రూపాయలు ఇచ్చేవారమని ఈ ప్రభుత్వంలో వస్తుందా అంటే అది కూడా లేదని మహిళలు సమాధానం ఇస్తున్నారని గంగుల పేర్కొన్నారు. ప్రజలను అన్ని రకాలుగా మోసగించిన టిడిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికలలో ప్రతి ఎన్నికలలో కూడా ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు గంగుల అభిమానులు పాల్గొన్నారు.



# గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు.

**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు .**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కన్వెన్స్ హాల్ నందు నేడు గంజాయి, డ్రగ్స్ నియంత్రణ పై జిల్లా నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఐఎఎస్ హాజరై మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియంత్రణలో భాగంగా జిల్లాలోని గ్రామీణ పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి గుర్తించిన మారుమూల, అటవీ మరియు ఖాళీ ప్రదేశాలను తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైల్వే స్టేషన్ నందు గల పార్సిల్ ఆఫీసుకు గంజాయి డ్రగ్స్ మొదలగునవి అక్రమంగా రవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఆన్లైన్ లో, కొరియర్ సర్వీసుల ద్వారా ఏదైనా మాదకద్రవ్యాలు రవాణా జరుగుతుంటే వాటిపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ పాఠశాలలు కళాశాలలో ఈగల్ కమిటీలు నిర్వహించి విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్కూలు కళాశాలలకు 100 మీటర్ల దూరంలో నిషేధిత పొగాకు,మాదకద్రవ్యాలు మొదలగు వస్తువుల విక్రయించే వ్యాపార సముదాయాలు ఉన్నాయేమో తనిఖీలు నిర్వహించి వాటిని పూర్తిగా అరికట్టాలని అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా వివిధగా స్కూలు కాలేజీలలో విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి, డ్రైన్ కేసులలో పట్టుబడిన ముద్దాయిలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనించాలని కోరారు. 2025 సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 9 కేసులు నమోదు కాగా 15 కేజీల గంజాయిని సీజ్ చేయడం మరియు 20 మందిని అరెస్టు చేయడంతో పాటు మూడు వాహనాలు సీజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు జిల్లా డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ హనుమన్న , జిల్లా ప్రొహిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్ , ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ ,నంద్యాల మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్ , రైల్వే పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కుమారి , నంద్యాల డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ మరియు వివిధ శాఖలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# వరిలో పైపాటుగా భాస్వరం ఎరువులు వాడరాదు.

**మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.**



మహానంది, పల్లె వెలుగు రైతులు వరిలో పైపాటుగా భాస్వరం ఎరువులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గోపవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఖరీఫ్ 2025 కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం చేస్తున్నామని, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి తాము వేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాలన్నారు. కౌలు కార్డు తీసుకున్న రైతులకు వారి పేరు మీదనే పంట నమోదు చేయడం జరుగుతుందని, ఎవరైనా కౌలు రైతులు ఉంటే వెంటనే సంబంధిత ఆర్ ఎస్ కె సిబ్బందిని గాని, వీఆర్వో ను గాని కలిసి సిసిఆర్సి కార్డ్ తీసుకోవాలని తెలిపారు.రైతులు అజటోబాక్టర్, అజోస్పిరిల్లం, అజోల్లా , ఫాస్ఫరస్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి జీవన ఎరువులను అధికంగా వాడి యూరియా ఎరువులను తగ్గించుకోవాలని, తద్వారా భూమిలో కర్బన శాతాన్ని, సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుకోవడం ద్వారా నేలను సారవంతం చేసుకోవచ్చన్నారు. ఎకరాకు 20 కిలోల ముడి జింకు వరి పంటలో వేయాలని, అదేవిధంగా జింక్ సల్ఫేట్ ను భాస్వరం ఎరువులతో కలిపి వాడరాదన్నారు.దుక్కిలో పొటాషియం ఎరువులను కల్పించాలని రైతులు ఖాలన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న రైతులు వెంటనే చేయించుకోవాలని, భవిష్యత్తులో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసి ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ శశిధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, లావణ్య, గ్రామ ఉద్యాన అధికారి రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# తాగి పాఠశాలకు వచ్చిన హెచ్ఎం సస్పెండ్



కమలాపురం జూలై 29 పల్లె వెలుగు పెద్ద చెప్పలి హై స్కూల్ కమలాపురం మండలం ప్రధానోపాధ్యాయుడు ఓబుల్ రెడ్డిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. మద్యం తాగి పాఠశాలకు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు పంపారు ఈ విషయంపై సమగ్ర విచారణ చేసేందుకు డిఈఓ ని విచారణ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు

## కొత్తూరు సుబ్బరాయునిలో ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ పూజలు..!



**నంద్యాల జిల్లా:: పాణ్యం (ప్రతినిధి::జులై 29 పల్లె వెలుగు)** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమును కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లా ఎస్పీ చాముండేశ్వరి దేవి కుటుంబ సభ్యులు మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం. రామక్రిష్ణ, అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పూలమాలలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర నాథ్ రెడ్డి, ఏఎస్ఐ రఫీ, గ్రామ నాయకులు మిలటరీ సుబ్బారెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 200 మందితో బిజెపి పార్టీ లో చేరిన దేశాయి గురు రాజ్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

### ఎమ్మిగనూరు నందవరం గోనెగండ్ల మండలంలో ప్రతి ఇంటి పైన బిజెపి జెండా ఎగరాలని నా సిద్ధాంతం దేశాయ్ గురురాజ్



**నందవరం పల్లె వెలుగు జూలై 29** ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీ నాయకులు,దేశాయి నెట్ వర్క్ అధినేత,దేశాయి యూత్ గౌరవ అధ్యక్షులు గురురాజ్ దేశాయి,మాజీ సర్పంచ్,ఎల్ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్ తో పాటు రెండు వందల మంది అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు.మంగళవారం కర్నూల్ జిల్లా లోని జరిగిన మౌర్యన్ హెూటల్ లో జరిగిన బిజెపి జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి దాదాపు ఇరవై వాహనాలలో మహిళలు కార్యకర్తలు 200మంది గురురాజ్ దేశాయి తన అనుచరులతో వెళ్లి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.అనంతరం పాత్రికేయులతో అయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో పనిచేసేందుకు బిజెపిలో చేరినట్లు తెలిపారు.వచ్చే సర్పంచ్ ఎంపిటిసి,జెట్పిటిసి,సార్వత్రిక ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపు కు కృషి చేస్తూ బిజెపి గెలుపునకు నిస్వార్థంగా పని చేసయడమే గాక పార్టీ పటిష్టకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్ కల్లెల శివ, కాసిం, వివిధ గ్రామాల నుంచి వేలాదిమంది తరలివచ్చారు



## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేద ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రభుత్వంపై నిందలు వేస్తున్న ప్రతిపక్ష నాయకులు



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జూలై 29** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని అలాగే నియోజకవర్గ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు అలాగే రేషన్ కార్డు (ఆహార భద్రత కార్డు) పేద ప్రజలకు గత ప్రభుత్వము 10 సంవత్సరాలు ఇవ్వకపోగా మా ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదు అన్నారు 18 నెలల ప్రజా పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ రేషన్ కార్డ్ లు పేద ప్రజలకు అందించడం జరుగుతుంది ఈ అభివృద్ధిని ఓరువలేక మాపై కక్ష కట్టి నిందలు వేస్తున్నారు రానున్న స్థానిక ఎలక్షన్లో దృష్టిలో ఉంచుకొని ప్రతిపక్ష నాయకులకు డిపాజిట్ దక్కదని భయంతో నిందలు వేయడం సరికాదన్నారు మండలంలోని ఏ గ్రామంలోనైనా ఇందిరమ్మ ఇండ్ల కోసం అలాగే రేషన్ కార్డుల కోసం డబ్బులు వసూలు చేసినట్టు నిరూపిస్తే ఏ శిక్షకైనా మేము సిద్ధమన్నారు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని రానున్న స్థానిక , మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీతో గెలుస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యూపీలో ఘోరం.. భర్తను సజీవదహనం చేసిన భార్య!

అంకితతో పాటు ప్రియుడు అయ్యూబ్, ఆమె మామ సుశీల్, బేబీ అనే వ్యక్తిపై కేసు నమోదు

యూపీలోని బాగ్‌నత్‌లో ఘోరం జరిగింది. భర్త సన్నీని భార్య అంకిత సజీవదహనం చేసింది. ప్రియుడు అయ్యూబ్ అహ్మద్, అంకిత మామ సుశీల్, బేబీ అనే వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టారు. దీంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... స్థానిక కందేరా గ్రామానికి చెందిన సన్నీకి గర్హీ కంగరాన్ గ్రామానికి చెందిన అంకితతో గతేడాది పెళ్లి అయింది.

## నాగుల పంచమి పండగ సందర్భంగా నాగదేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై29** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్ళపల్లి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో నాగదేవత ఆలయంలో ఉన్న పుట్ట వద్ద మహిళలు పాలుపోయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా, ఈ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పుట్ట వద్ద పాలు పోసినారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆ నాగేంద్రుడి దివ్యమైన ఆశీస్సులు నియోజకవర్గంలోని ప్రజలందరిపై ఉండాలని అలాగే. ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనం గంట లేటు

### ఆకలితో అలమటించిన విద్యార్థినులు

### మీడియాను అనుమతించని సిబ్బంది

### వెల్టూరు పాఠశాలను సందర్శించిన తహసిల్దార్



**అచ్చంపేట జులై 29 పల్లె వెలుగు దినపత్రిక** నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామానికి చెందిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం గంట లేట్ అయింది ఫలితంగా విద్యార్థులు ఆకలితో అలమటించారు మధ్యాహ్నం 1.15 గంటలకు పెట్టాల్సిన భోజనం గంటకు పైగా లేటుగా పెట్టారు ఈ విషయం మీడియాకు తెలియడంతో వెంటనే పాఠశాల వద్దకు వెళ్ళగా సిబ్బంది పాఠశాల గేటుకు తాళం వేసి జాగ్రత్తపడ్డారు విషయం తెలుసుకున్న అచ్చంపేట తాసిల్దార్ సైదులు హుటాహుటిన గురుకుల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో ఆరా తీశారు విద్యార్థులను పలకరించేందుకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్థు నులు భోజనం చేయకుండా ముందే ఉపాధ్యాయులు ఎలా భోజనం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు

**ఆలస్యమైంది వాస్తవమే: తహసిల్దార్** మధ్యాహ్నం భోజనం గంటకు పైగా ఆలస్యమైన విషయం వాస్తవమేనని తాసిల్దార్ మీడియాకు తెలిపారు మరోసారి ఇలాంటి పరిస్థితులు రావడం కాకుండా జాగ్రత్త వహించాలని సూచించినట్లు తెలిపారు నిర్లక్ష్యం వహిస్తే తప్పక చర్యలు ఉంటాయని హెచ్చరించారు

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం



**తలకొండపల్లి జూలై 29 (పల్లె వెలుగు దినపత్రిక** )రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇశ్రాయపల్లి గ్రామంలో నిన్న సాయంత్రం బరిగెల వెంకటమ్మ. చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి గారు మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా మూడువేల రూపాయలు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది మరియు కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి గారు మృతురాలి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహయం చేశారు ఈ కార్యక్రమంలో ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు శ్రీశైలం, కశి రెడ్డి ప్రకాష్ రెడ్డి, సాయికిరణ్, శ్రీశైలం, , మహేష్, బాలకృష్ణ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


## కూటమి పాలనలో సంక్షేమం లేదు అభివృద్ధి లేదు



**బనగానపల్లె జులై 29 పల్లెవెలుగు** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన కాలంలో ప్రజా సంక్షేమం లేదు, అభివృద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు మంగళవారం కొలిమిగుండ్ల మండలం ఉమ్మాయి పల్లె ,ఉమ్మాయిపల్లె తండా గ్రామాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , ఉమ్మడి కర్నూలు జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి పాల్గొని చంద్రబాబు మోసాలను గ్రామస్తులకు వివరించారు వైసీపీ ప్రజా సంక్షేమ పాలన అందించింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో వైసీపీ జనరంజకమైన పాలన అందించిందని వైఎస్సార్సీపీ హయంలో ఉమ్మాయిపల్లె, ఉమ్మాయిపల్లె తండా గ్రామాల్లో 20 కోట్ల రూపాయలతో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చెప్పట్టమని మొదటి విడతలో 325 మందికి భూపంపిణీ చేశామని అయితే రెండవ విడతలో మళ్ళీ భూపంపిణీ చేయాలని చూస్తే కోర్టు కు వెళ్ళి అడ్డుపడ్డ చరిత్ర మంత్రి బిసి జనార్దన్ రెడ్డిదని అన్నారు నాలుగు నెలల నుంచి ఉపాధి హామీ కూలీలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం...సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన నీచ చరిత్ర కూటమి ప్రభుత్వందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా..

### తెదేపా నేత మహేశ్వర్ రెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా ఇస్తుందని గాజులపల్లె తేదేపా నేత, యూనిట్ ఇన్చార్జి గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలోని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్వగృహం నందు ఆయన చేతుల మీదగా సీఎం సహాయ నిధి చెక్కులను అందుకున్నారు. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గాజులపల్లి గ్రామానికి చెందిన వెంకటస్వామి రూ. 87 వేలు, లాల్ రెడ్డి రూ.20 వేల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేత అందించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులు నారుమడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి.... వ్యవసాయ అధికారి సుమతి.




**రుద్రవరం. పల్లె వెలుగు :** రైతులు నారుమడిలో యాజమాన్య పద్ధతులు తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. మంగళవారం మండలంలోని చిత్రేనిపల్లి గ్రామంలోపొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి జి. సుమతి మాట్లాడుతు గ్రామం లో వరి నాట్లు ముమ్మురంగా సాగు అవుతున్నాయని తెలిపారు. రైతులు నాట్లు వేసేముందుగా జింక్లోప నివారణకు జింక్ సల్ఫేట్ ఎకరాకు 20 కేజీలు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. వరి సాగులో రైతులు తప్పనిసరిగా చదరపు మీటర్ కు 33 కుదుళ్ళు ఉండేలాగున చూసుకోవాలని తెలిపారు.త్వరలో గ్రామానికి యూరియా వస్తుందని తెలిపారు. వరి లో యాజమాన్య పద్ధతులు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు రాజు. ఫహీమా తబస్సుమ్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సొల్మన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ని కలసిన: వికలాంగుల ఆదర ణ సేవా సమిత్ అధ్యక్షులు జజ్జారి మరియదాసు:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు –** మండలం (చెన్నూరు గ్రామం) వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళ్లగడ్డ నియోజక వర్గం భూమా కిషోర్ రెడ్డి ని వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు జజ్జారి మరియదాసు మర్యాద పూర్వకంగా కలిసి శాలువలతో పూల మాలలతో సన్మానించా రు.

అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వికలాంగుల సేవా సమిత్ అధ్యక్షులు జజ్జారి మరియ దాసు మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై కలిసి పని చేయాలని అంతే కాకుండా స్థానిక సంస్థలే ఎన్నికలలో వికలాంగులకు ప్రాముఖ్యత ఇవ్వాలని అలాగనే నాలుగు శాతం రిజర్వేషన్లు దివ్యాంగులకు 2016 చట్టం ప్రకారం రావాల్సింది రాయితీల విషయంలో అయితేనేమి చర్చించి వికలాంగులకు వైఎస్ఆర్సిపి పార్టీలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జారి మరియదాసు ,రుద్రవరం మండలం అధ్యక్షులు అబ్దుల్, మందలూరు అధ్యక్షులు బాల ఎల్లప్ప ,మిట్టపల్లి అధ్యక్షులు నారాయణ, మండల సెక్రటరీ కొత్తూరు సత్తారు తదితరులు పాల్గొన్నారు. మీ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి అన్నారు.

## జిల్లాలోనే ఆదర్శ పాఠశాలను బెస్ట్ స్కూల్ గా ఎన్నిక:

### టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి యామగురప్ప:( రాయల్)

**శిరివెళ్ళ: పల్లె వెలుగు** – మండలం జిల్లాలోని శిరివెళ్ళ ఆదర్శ పాఠశాలను బెస్ట్ పాఠశాలగా గుర్తింపు ఎన్నిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందని సిరివెళ్ల టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి యామగురప్ప అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల సిరివెళ్లలో జూలై నెల 29 తేదీన ఆదర్శ పాఠశాలను పిఎం శ్రీ బెస్ట్ స్కూల్ గా ఎన్నికైన అయిన, ఎన్నుకున్న బడినందుకు దేశానికి అంకితం చేశారన్నారు. మన యూని యన్ కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులు శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ 29- 7 -2025 వార్షికోత్సవ ఉత్సవాల సందర్భంగా బెస్ట్ పీఎంసీ స్కూళ్లను పిఎంసి స్కూళ్లను దేశానికి అంకితం చేశారు. పిఎం శ్రీ స్కూల్ అనగా పీఎం శ్రీ పారామీటర్స్ ప్రకారంగా కొన్ని స్కూల్లను కేంద్ర ప్రభుత్వం ఎన్నుకొంది. వీటికి మంచి ఫండ్స్ నివ్వడము డెవలప్ చేయడానికి స్కూల్ గా ఎన్నుకున్నబడిన స్కూలు ప్రాంతంలో ఎగ్జామ్పుల్ అంటే ఉదాహరణ స్కూల్ గా ఆదర్శ స్కూల్గా ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వ ము శ్రీ ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఆఫ్ రైసింగ్ ఇండియా అనే స్కీమ్ ద్వారా డెవలప్ చేస్తున్నారు మన నంద్యాలలో 40 పి ఎం సి స్కూల్స్ ఉన్నాయి ఆ 40 స్కూళ్లలో పిఎంసి ఆదర్శ పాఠశాల శిరివెళ్ళ బెస్ట్ స్కూల్ గా నంద్యాల డిస్ట్రిక్ట్ లో బెస్ట్ స్కూల్ గా ఎన్నుకున్నబడినది ఎన్నుకున్నబడినందుకు ఈరోజు ఎన్ ఈ పి 2020 ఐదవ వార్షికోత్సవ సంబరాల సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిర్భావం చేశారు ఆదర్శ పాఠశాల శిరివెళ్ళ బెస్ట్ పి ఎం శ్రీ స్కూల్ గా ఎన్నుకున్న బడినందుకు డిఈఓ జనార్దన్ రెడ్డి , డిప్యూటీ డిఈఓ శ్రీ శంకర్ ప్రసాద్, ఎం పి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇస్రాత్ బేగం, మరియు టిడిపి లీడర్ యమ గుర్రప్ప, ఏ ఎం ఓ మాధవి లత ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కూడా అభినందించారు .ఆదర్శ పాఠశాల శిరివెళ్ళ భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాలని అందరూ ఆశీర్వదించారు.



పల్లె వెలుగు

బుధవారం 30 -7-2025

# విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





## వసతి గృహాల్లో ఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు ప్రభుత్వం స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల బీసీ బాలికల వసతిగృహం కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకున్నారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య భోజనం మెనూ వివరాలను గండ్ర దంపతులు ఆరతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకు కనీసం తలుపులు కూడా లేవని విద్యార్థిని విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభించలేదని విమర్శించారు.జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య,కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్,రామంచ భద్రయ్య, ఆకుల తిరుపతి,శ్రీపెల్లి రామణాచారి, పాసికంటి రామకృష్ణ చాడా క్రిష్ణ స్వామి, హఫీజ్ , మంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారు :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థుల్లో సృజనాత్మకతను అభివృద్ధి చేస్తే చదువులో అద్భుతాలు సాధిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం కాళేశ్వరం ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతిక శాస్త్రంలో న్యూటన్ సిద్ధాంతాలపై నిర్వహించిన దశావతారంపై నిర్వహించిన "వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని అక్షయ భౌతికశాస్త్రంలో చేసిన దశావతారం ప్రదర్శన ఆకట్టుకుందని అభినందించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం దక్కించుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు.కష్టమైన భౌతికశాస్త్రంలో 10 మంది విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మధ్యలో ఇతర అంశాలతో మిళితంగా సమాధానాలు ఇవ్వడమేకాక, శాస్త్రవేత్తల పేర్లు, చిత్రాలను గుర్తుపెట్టుకొని అద్భుతంగా వివరించిన విధానాన్ని కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని, అవకాశాలు కల్పిస్తే వారు తమ లక్ష్యాలను సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని కృషి, పట్టుదలతో చదవాలని అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను భవిష్యత్తు లో ఏమి అవుతారని అడుగగా లాయర్, ఐఐటీ ఇంజినీర్, డాక్టర్, ఉపాధ్యాయులు, లెక్కల ప్రొఫెసర్ అవుతామని చెప్పగా అభినందించారు. ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు వల్ల ఏ పదవినైనా సాదించగలమని అలాంటి ఉపాధ్యాయుల వల్లనే నేను కలెక్టర్ కాగలిగానని తెలిపారు.భౌతికశాస్త్రంలో న్యూటన్ గమన నియమాలపై అక్షయ ప్రదర్శించిన దశావతారం మాదిరిగానే సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, వారిలోని పౌష్టిక మేధస్సును పదిలపరచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు.అనంతరం కను బొమ్మలతో మహాదేవపూర్ 8వ తరగతి విద్యార్థులు చేసిన కోడింగ్ వీక్షించారు. ఈ టెక్నిక్ ద్వారా మాటలు, పాటలు లేదా సంకేత భాషల అవసరం లేకుండా కేవలం కనుబొమ్మల కదలికలతో ఒకరు రాసిన వాక్యాన్ని మరో విద్యార్థి కనుబొమల ద్వారా గ్రహించి ఖచ్చితంగా చెప్పగలగడం పట్ల అభినందించారు.అనంతరం భౌతిక శాస్త్రంలో న్యూటన్ నియమాలను అవధానం చేసిన విద్యార్థిని అక్షయకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రాన్ని, మెడల్ ను అందచేశారు.ఇట్టి కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ సిద్ధం అరుణ్ కుమార్ వ్యవహరించారు.హెచ్ఎం రాజేందర్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రామారావు, ఎంఈఓ ప్రకాష్ బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో,కోడవటంచ దేవాలయాల్లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

### నాగదేవుని పుట్ట వద్ద దీపాలు వెలిగించిన మహిళలు



**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మరియు రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు,శ్రీనివాసులు నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవుని ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. తమ కుటుంబాలు చల్లగా ఉండాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడవటంచ దేవస్థానం చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, డైరెక్టర్ శ్రీపతి సుదర్శన్,కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ తదితరులు పాల్గొన్నారు



## రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులను సరఫరా చేయాలి ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు.కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు.అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.చిట్యాల మండలంలో యూరియా కొరత ఉంది, ప్రత్యాన్మయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యాలలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు.రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్ ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం కాళేశ్వరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు కోలా శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన సందర్భంగా శాలువాతో సన్మానించారు. జూలై 1న హైదరాబాద్‌లో హకీంపేట క్రీడా పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో పాల్గొన్న మన జిల్లా నుండి విద్యార్థులు ఎంపికకావడం పట్ల ఆయన అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.కాళేశ్వరం గ్రామానికి చెందిన ఈముగ్గురు విద్యార్థులుఅథ్లెటిక్స్విభాగాల్లో ప్రతిభ కనబరిచారని తెలిపారని తెలిపారు.



## విద్యకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం:ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, రానున్న రోజులలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చిట్యాల మండలంలోని శాంతినగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తూ ఉపాధ్యాయుడిలా మారి సందడి చేశారు. పలకలు, నోటు బుక్స్, పెన్సిల్స్, బలపాలు, చాక్లెట్స్ అందజేశారు.



## దివ్యాంగుల ఉపకరణాల కొరకు ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి

### అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని దివ్యఅంగులకు ఉపకరణాలను జారీ చేయడానికి అర్హుల ధ్రువ పత్రాలను పరిశీలన పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యఅంగుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుదారుల ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలోనే అర్హుల జాబితాను ప్రకటించి వారికి అవసరమైన ఉపకరణాలను అందిస్తామని తెలిపారు. రిట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వెహికల్, లాప్ టాప్, హై గ్రేడ్ వీల్ చైర్, మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, టాబ్స్, 5జి స్మార్ట్ ఫోన్స్, బ్యాటరీ మినీ ట్రెడింగ్ ఆటో, బ్యాటరీ ఆపరేటింగ్ వీల్ చైర్ తదితర ఉపకరణాల కొరకు దరఖాస్తులు వచ్చినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జి. మల్లీశ్వరి, జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని, డీఆర్డీఓ పీడీ, ఇంచార్జి డీఎంహెచ్ఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## బాలుర వసతి గృహన్ని తనిఖీ చేసిన మండల అధికారి :ఎడ్ల సునీల్ కుమార్

**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు రెగొండ మండల కేంద్రంలోని ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలుర వసతి గృహం మరియు పాఠశాల పరిసరాలను మండల ప్రత్యేక అధికారి ఎడ్ల సునీల్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించిన ప్రకారం క్రింది అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థులకు అందించబడే ఆహార మెనూ మరియు నాణ్యత, మానవరహిత తాగునీటి సరఫరా మరియు పనితీరు, ఫుడ్ కమిటీ కార్యకలాపాలు మరియు సమీక్ష, వంటశాల పరిసరాల పరిశుభ్రత మరియు వంట సామాగ్రి భద్రత,టాయిలెట్ల పరిశుభ్రత,ఉపాధ్యాయుల హాజరు శాతం పరిశీలన,విద్యార్థుల ఆరోగ్య నిర్వహణ కోసం మెడికల్ ఆఫీసర్ సూచనలు మండల ప్రత్యేక అధికారి, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల ప్రామాణిక ప్రక్రియలు పాటించాలని, అలాగే పాఠశాల మరియు హాస్టల్ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.



# వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించుకోవచ్చు :జిల్లా కలెక్టర్





ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను దహనం చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఉత్తమమైన ఎరువుగా వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం కలెక్టర్ రాహుల్ శర్మ కాళేశ్వరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వ్యర్థాల దహన వాటికను పరిశీలించి దహన ప్రక్రియ, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సరస్వతి ఘాట్ వద్ద గోదావరి ఉధృతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచే దిశగా ఈ చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధులు బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం ప్రబలిన ప్రాంతాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చికిత్స తీసుకుంటున్న ప్రజలను ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వ్యాధులు బారిన పడి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోందని స్నానాలు చేసే భక్తులకు గోదావరిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ నిరంతరం గోదావరి వద్దకు వచ్చే భక్తులపై నిఘా ఉంచాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే స్పందించాలని గోదావరి నీటి మట్టం ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తే తీర ప్రాంత ప్రజలకు తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు వంటి అత్యవసర వనరులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో స్థానిక రెవెన్యూ అధికారులను లేదా కంట్రోల్ రూమ్ 90306 32608 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. పిండ ప్రదానం చేయు భవనాన్ని అందుబాటులోకి తేవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామారావు, ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# చేనేత కార్మికుల రుణమాఫీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం



**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో చేనేత కార్మికుల రుణమాఫీ కోసం జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హత కలిగిన 140 మంది చేనేత కార్మికుల రుణమాఫీకి సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించి, రాష్ట్ర కమిటీకి సిఫారసు చేసినట్లు తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు.రుణమాఫీ ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భారం తగ్గి, వారి జీవనోపాధులు మెరుగుపడతాయని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడీ శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ సీఈఓ వజీర్ సుల్తాన్, ఎల్డిఎం తిరుపతి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, చేనేత శాఖ డిడి జయరాజ్, డిసిఎవో శైలజ, విచారణ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తా

**- 20, 21 వార్డులల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటన..**

**- మౌలిక సదుపాయాల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదు..**

**- అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం..**





**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20, 21 వార్డులు హనుమాన్ నగర్, శాంతినగర్ తదితర వార్డులల్లో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వారి సమస్యలతో కూడిన దరఖాస్తులను ఎమ్మెల్యే కు ఇవ్వగా, వారి సమస్యలను వింటూ కాలనీల్లో కలియతిరిగారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే అన్నారు. కాలనీలల్లో ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అదేవిధంగా కాలనీలో నెలకొన్న విద్యుత్, పారిశుధ్య సమస్యలను అధిగమించేందుకు మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఓసీ – 2 తో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడి పలువురి ఇళ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారికి వెంటనే పరిష్కార మార్గం చూపాలని సింగరేణి జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్ కు ఎమ్మెల్యే సూచించారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు.





హైదరాబాద్ కోర్ సిటీ ఏరియాలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని చెప్పారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి గారు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. “నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి. పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి..” అని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ అవినీతిపై విచారణ చేపట్టాలి..

**కలెక్టర్, పీడీలకు ఫిర్యాదు చేసిన గుంటూరుపల్లి గ్రామస్తులు..**



**భూపాలపల్లి జూలై 29 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల అవినీతిపై విచారణ జరిపించాలని ఆ గ్రామస్తులు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పీడీలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులలో సుమారు 40 లక్షల రూపాయల అవినీతి జరిగిందని తెలిపారు. తమకు తెలియకుండా నిధులను మాజీ ప్రజా ప్రతినిధి సొంత అకౌంట్ కు మరలించుకున్నారని లేఖలో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెం శ్రీనివాస్ రావు,సదా శివ రావు,మెట్టు శేషగిరి రావు,శివ రామ కృష్ణ,ముద్దన నాగరాజు,శ్రీనివాస్,శ్రీకాంత్, ధనుష్,పువాటి హరికృష్ణ,సతీష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలి

**– సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి,ఎస్సై కురుమూర్తి**



**వెల్దండ జూలై29 పల్లె వెలుగు దినపత్రిక** ఇంటర్ మొదటి,రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు చదువుపై మాత్రమే దృష్టి సారించాలని సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి,ఎస్సై కురుమూర్తి తెలిపారు. మంగళవారం క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ మీడియా,తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజక వర్గంలోని వెల్దండ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా వెల్దండ సీఐ,ఎస్సై పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని,మంచి ఉద్యోగం సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే సంకల్పంతో చదవాలని సూచించారు. ఇంటర్ చదువు చాలా ముఖ్యమైనది అని చెప్పారు. బాగా చదువుకుంటే,మీ తల్లిదండ్రులకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం వల్ల కళాశాలకు,గ్రామాలకు,మండలాలకు మంచి పేరు ప్రాఖ్యాతలు వస్తాయని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని,ఎదగాలనే ఆకాంక్ష ఉండాలని,బీద కుటుంబంలో పుట్టామని ఎప్పుడు అనుకోకుండా,చదువుపైన మాత్రమే దృష్టి సారించాలని చెప్పారు. ఫోన్ లకు,టీవీ లకు దూరంగా ఉండాలని అన్నారు. ఎటువంటి చెడు ఆలోచనలు,ఆలోచనలు రాకుండా ఉండేందుకు తల్లిదండ్రుల నుంచి సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు.ఉమ్మడి పాలమూరు క్యూ న్యూస్,శనార్తి తెలంగాణ మీడియా స్టాపర్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి, మంచి ఫలితాలు సాధిస్తే,సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్,అధ్యాపకులు ప్రవీణ,విజయ లక్ష్మి,శివ ప్రసాద్,రమేష్,సుమలత,అంజమ్మ,కిరణ్,చిదానందం,పర్వతాలు,ఖాజా బేగం,నవీన్ పాల్గొన్నారు..

# సీత్లా భవాని వేడుకల్లో పాల్గొన్న అమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయక్

**ఆమనగల్ జూలై 29 (పల్లె వెలుగు దినపత్రిక)** అమనగల్ మున్సిపాలిటీలోని 1వార్డు చంద్రన్ పల్లి తండాలో సీత్లా భవాని వేడుకలు ఘనగ నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు , గిరిజన రాష్ట్ర నాయకులు నేనావత్ పత్య నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలు పాడిపంటలు మంచిగా పండాలని సీత్లా భావాన్ని కొలుస్తారని తెలిపారు. బంజారాల సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. తమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పత్య నాయక్ ని చంద్రన్ పల్లి తండా వాసులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసదేవుపూర్ మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, పంతు నాయక్ , కుమార్ నాయక్, నిరంజన్ నాయక్, యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, గోపాల్, శ్రీకాంత్ నాయక్, శ్రీను నాయక్, జైపాల్ నాయక్, లచ్చు, గ్రామ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు నారుమడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి: వ్యవసాయాధికారి సుమతి

**రుద్రవరం ప్రతినిధి జూలై 29 పల్లె వెలుగు**

రైతులు వరి నారుమడిలో తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులు పాటించాలని రుద్రవరం మండల వ్యవసాయాధికారి జి. సుమతి కోరారు. మంగళవారం మండలంలోని చిత్రేనిపల్లి గ్రామంలో నిర్వహించిన “పొలం పిలుస్తోంది” కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గ్రామంలో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. వరి నాట్లు వేసే ముందు రైతులు జింక్ లోప నివారణకు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ తప్పనిసరిగా వాడాలని సుమతి సూచించారు. అలాగే, వరి సాగులో చదరపు మీటర్‌కు 33 కుదుళ్ళు ఉండేలా చూసుకోవాలని ఆమె నొక్కి చెప్పారు. త్వరలో గ్రామానికి యూరియా అందుబాటులోకి వస్తుందని రైతులను ఉద్దేశించి తెలిపారు. ఈ సందర్భంగా వరిలో యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సొల్మన్, మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఛత్తీస్ గఢ్ అడవుల్లో అనూహ్య దృశ్యం!







**ఛత్తీస్ గఢ్ అడవుల్లో అమరవీరుల స్మారక స్థూపాలను కూల్చేసిన భద్రత బలగాలు**

**వృక్షాలనే 'స్మారక స్థూపాలు'గా మార్చిన మావోయిస్టులు.**

**ఇలాంటి దృశ్యాలు చూసిన భద్రత సిబ్బంది ఆశ్చర్యానికి గురి అయ్యారు**

**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు జులై 29 :** ఛత్తీస్ గఢ్ అడవుల్లో నక్సల్స్ ఏరివేతలో పాల్గొంటున్న భద్రతా బలగాలకు అనూహ్య దృశ్యం ఎదురవుతోంది. ఈ సరికొత్త దృశ్యాన్ని ఆనవాళ్లు లేకుండా చేసేందుకు భద్రతా బలగాలు ఉపయోగిస్తున్నది తుపాకులు కాదు, తుపాకీ గొట్టం నుంచి నుంచి నిప్పులు కక్కే తూటాలు కాదు. గొడ్డళ్లను చేబూని సరికొత్త దృశ్యపు ఆనవాళ్లను చెరిపేందుకు చేస్తున్న ప్రయత్నం విప్లవోద్యమ పరిశీలకుల్లో చర్చకు దారి తీసింది. ఆ ఆసక్తికర దృశ్యపు వివరాలను తెలుసుకునే ముందు క్లుప్తంగా వర్తమాన పరిణామాలను ఓసారి మననం చేసుకుంటే.. వచ్చే మార్చి నెలాఖరుకల్లా నక్సల్స్ రహిత దేశంగా మారుస్తామని కేంద్రం పదే పదే పునరుద్ఘాటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆయుధాలను చేబూనిన మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని, ఆపరేషన్ కగార్ ను నిలిపేసే ప్రసక్తే లేదని కేంద్రంతోపాటు ఛత్తీస్ గఢ్ రాష్ట్ర పాలకులు సైతం స్పష్టం చేస్తున్న విషయం కూడా విదితమే. భద్రతా బలగాల గాలింపు చర్యలు, నిర్వహిస్తున్న వరుస ఆపరేషన్ల ఫలితంగా మావోయిస్టు పార్టీకి చెందిన కీలక నేతలు అనేక మంది ఎన్కౌంటర్లలో మరణిస్తున్నారు కూడా. ఇదే దశలో వందలాది మంది నక్సలైట్లు 'లొంగుబాట'ను కూడా ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే విప్లవోద్యమ అభిమానులతోపాటు కమ్యూనిస్టు పార్టీలు, పలువురు మేధావులు ఛత్తీస్ గఢ్ లో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణాలో అధికార పార్టీకి చెందిన ముఖ్యులు సైతం మావోలతో చర్చలు జరపాలని కోరుతున్నారు. శాంతి చర్చల కోరికపై, డిమాండ్లకు కేంద్రంతోపాటు ఛత్తీస్ గఢ్ బీజేపీ పాలకులు సైతం ససేమిరా అంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్ గఢ్ లోని తీవ్రవాద ప్రాబల్యం గల నారాయణ్ పూర్, దంతెవాడ, బీజాపూర్, కాంకేర్, సుక్మా తదితర జిల్లాల్లో భద్రత బలగాలు నక్సల్స్ ఏరివేతతోపాటు వారి ఆనవాళ్లను సైతం లేకుండా చేస్తున్నాయి. అబూజ్ మడ్, కర్రెగుట్ట, నేషనల్ పార్క్ వంటి కీలక ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆపరేషన్లలో భద్రతా బలగాలు భారీ విజయాలనే సాధిస్తున్నాయి. ఇదే దశలో గతంలో నక్సల్స్ నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాలను కూల్చేసిన ఘటనలు అనేకం. కాంక్రీట్ పదార్థాలతో గతంలో నిర్మించిన భారీ స్థూపాలను పేల్చేసిన, గునపాలతో కూల్చేసిన ఘటనలు అనేకం. అయినప్పటికీ ప్రస్తుతం ఛత్తీస్ గఢ్ అడవుల్లో సరికొత్త రీతిలో నక్సల్స్ 'స్మారక స్థూపాలు' కనిపిస్తున్నాయి. ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ కకావికలమవుతున్న పరిస్థితుల్లో, పరిణామాల్లోనూ ఈ సరికొత్త దృశ్యం సాక్షాత్కరిస్తుండడమే అసలు విషయం. ఇక్కడున్న ఫొటోలను ఓసారి నిశితంగా పరిశీలించండి. ఇప్పచెట్ల ముందు భాగాన ఎర్ర రంగులో కనిపిస్తున్న శిలల వంటి ఆకృతులు రాళ్లు, కంకర, సిమెంట్ లతో నిర్మించినవి ఏమాత్రం కావు. భారీ వృక్షాలనే 'స్మారక స్థూపాలు'గా మార్చిన దృశ్యమిది. పచ్చని అడవుల్లో చెట్లనే స్మారక స్థూపాలుగా మారుస్తున్న తీరుకు భద్రతా బలగాలు సైతం నివ్వెరపోతున్నాయట. సిమెంట్, కంకర, రాళ్లతో స్థూపం నిర్మించడం ఇప్పుడున్న నిర్బంధ పరిస్థితుల్లో అసాధ్యమని భావించిన మావోయిస్టు పార్టీ గ్రామ కమిటీలు ఒకటి, రెండు రోజుల్లోనే చెట్లను ఇలా అమరవీరుల 'స్మారక స్థూపాలు'గా చెక్కుతున్నాయట. నక్సలైట్ల గాలింపు చర్యల్లో భాగంగా ఛత్తీస్ గఢ్ అడవులను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు తాళ్లతో వీటిని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కూల్చివేత సాధ్యంకాని పరిస్థితుల్లో గొడ్డలి చేబూని వాటిని నరికేస్తున్నారు. ఈ సరికొత్త స్మారక స్థూపాల దృశ్యాలపై విప్లవోద్యమ పరిశీలకులతోపాటు కమ్యూనిస్టు పార్టీలు కూడ్గా తమదైన శైలి భావనను వ్యక్తీకరిస్తుండడం గమనార్హం. 'విప్లవకారులను భౌతికంగా నిర్మూలించవచ్చుగాని, విప్లవాన్ని నిర్మూలించలేరని, దాని భావజాలాన్ని రూపుమాపలేరు' అనే వాదనను విప్లవోద్యమ అభిమానులు ఈ సందర్భంగా వినిపిస్తున్నారు. సమాజంలో దోపిడీ, అసమానతలు ఉన్నంతకాలం విప్లవం ఉంటుందని, దాని భావజాలం కూడా బతికే ఉంటుందని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఛత్తీస్ గఢ్ అడవుల్లోని తాజా స్థూపాల దృశ్యాన్ని ప్రస్తావిస్తూ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా దంతెవాడ జిల్లా ఖహ్పెనార్ సమీపంలో నక్సలైట్లు నిర్మించిన మూడు స్మారక స్థూపాలను భద్రతా బలగాలు తనిఖీల్లో గుర్తించినట్లు మాలెవాహి పోలీసులు ప్రకటించారు. మూడింటిలో రెండు చెక్కతో, మరొకటి సిమెంట్ రాయితో తయారు చేయబడ్డాయని, ఆపరేషన్ టీం గొడ్డలి, క్రౌబార్ సహాయంతో వాటిని అక్కడికక్కడే కూల్చివేసినట్లు చెప్పారు. ఈ స్మారక స్థూపాలను గతంలో చనిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, డిప్యూటీ కమాండర్ రాము, జైమాన్, సునీతల పేర్లతో నిర్మించారని పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా భద్రతా బలగాలను రెచ్చగొట్టేందుకు మావోయిస్టులు ప్రయత్నిస్తారని, అప్రమత్తతతో తమ బలగాలు నక్సల్స్ యత్నాన్ని తిప్పికొడుతూ ముందుకు సాగుతున్నట్లు మాలెవాహి పోలీలు వెల్లడించారు.

# ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి.



**అన్ని పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాం.**

**జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ తనిఖీ,**

**విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించిన..... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం.**

**ములుగు జిల్లా బ్యూరో ( (పల్లె వెలుగు జూలై 29 :**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ, 10 వ తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను పరిశీలించి, విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చేశారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు



పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాలంపేట లోని రామప్ప రిజర్వాయర్, తుమ్ ను పరిశీలించి వివరాలను అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రాజి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.





**ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ( (పల్లె వెలుగు జూలై 29 :**

ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హెచ్చరించారు. మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పురుగుమందులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ వారికి తెలపాలని, రిజిస్టర్ లు సక్రమంగా పాటించాలని సూచించారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు నానో యూరియా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. శైలజ, ఏ ఈ ఓ లు సుకుమార్, మహి పవన్, పి ఏ ఎస్ సీఈఓ శంకరయ్య, రమేష్, రైతులు ఐలయ్య, రజినీకర్, సురేష్ తదితరులు ఉన్నారు.



## మార్కెట్ కార్మికులకు యూనిఫాంల పంపిణీ.

**పాలకమండలికి ధన్యవాదాలు తెలిపిన శివారపు శ్రీధర్.**



**కేసముద్రం, జులై 29 పల్లె వెలుగు** కసముద్రం వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే 154 మంది కూలి, 228 మంది హమాలి కార్మికులకు ఒక్కో కార్మికుడికి రూ.2 వేల విలువైన యూనిఫామ్ ల నుండి మంగళవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పదిమంది కార్మికులకు అందజేశారు. మార్కెట్ లో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాంలు అందజేసిన మార్కెట్ చైర్మన్, పాలక మండలికి, అందుకు కృషి చేస్తున్న డియంఓ వెంకటేశ్వర్లు, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమర లింగేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ఓలం రమేష్, తెలంగాణ రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మార్కెట్ గ్రేడ్ 3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మార్కెట్ సిబ్బందికి తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు మిట్టగడుపుల వెంకన్న, బండి రాజు, ప్రవీణ్, తార, సాంబలక్ష్మి, జాటోత్ మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మానుకోట పర్యటనను విజయవంతం చేయాలి.



**కేసముద్రం, జులై 29 పల్లె వెలుగు** బుధవారం మొదటిసారి మానుకోట జిల్లాకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు పర్యటనను విజయవంతం చేయాలని ప్రభారి, మాజీ జడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల ప్రభారి నాయిని ధర్మారెడ్డి మాట్లాడుతూ బుధవారం మానుకోట విఆర్ఎన్ గార్డెన్ లో నిర్విహించే మానుకోట జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమవేశానికి కేసముద్రం మండలం నుండి బిజెపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్, మండల నాయకులు గాంతి వెంకటరెడ్డి, సింగంశెట్టి మధుకర్, బోడ వెంకన్నలు పాల్గొన్నారు.

## ప్రైవేటు, ఆసుపత్రులను వైద్యశాఖ అధికారులు విస్తృతంగా తనిఖీ చేయాలి

**అనుమతి లేని ఆసుపత్రులను వెంటనే సీజ్ చేయాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మర్రాజు నాగార్జున రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి.**



**మేడ్చల్ టౌన్: ( పల్లె వెలుగు ) జూలై 29** :గత కొంతకాలంగా రాష్ట్రంలో జరుగుతున్న మెడికల్ మాఫియా ఆగడాలు అంతులేకుండా పోతున్నాయని. సామాన్యునికి వైద్యం అందాలంటే చుక్కలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మర్రపు నాగార్జునరావు అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల అనుమతి లేని వైద్యంతో ప్రజల జీవితాలతో చెలగాటం మాడుతున్న మెడికల్ మాఫియా రాష్ట్రవ్యాప్తంగా చెలరేగుతున్నదని ఆయన పేర్కొన్నారు. వారు ఏం చదివారో, ఎక్కడ డాక్టర్ కోర్సు చేశారో తెలియని పరిస్థితి నెలకొన్నదని, పెద్ద డాక్టర్లమని మాత్రం బోర్డులు తగిలేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం చేసే డాక్టర్లు తమ ఉద్యోగం కన్నా ప్రైవేటు క్లినిక్లకే ప్రాధాన్యమిస్తున్నారని, తూతూ మంత్రంగా ఉద్యోగం నిర్వహిస్తున్నారని, అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారని ఆయన అన్నారు. చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు, భ్రూణా హత్యలు విపరీతంగా జరుగుతున్నాయని ఇది జగమెరిగిన సత్యమని అన్నారు. కొన్నిచోట్ల అధికార, ప్రతిపక్ష నాయకులను ప్రసన్నం చేసుకుని వారి కనుసన్నల్లో తమ దందాను ఇంకా విస్తృతం చేసుకుంటున్నారని, కంటికి కానరాని నకిలీ స్కానింగ్ సెంటర్ లు ఎన్నో నడుస్తున్నాయని, ఈ విషయం వైద్య శాఖ అధికారులకు తెలియదా అంటే అందరూ ముక్కున వేలేసుకునే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లాలో వైద్యశాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్డెంట్లు ఎవరు ఏమి చేస్తున్నారో ఎవరికి తెలియదని వారి వృత్తి ధర్మంలో చేయాల్సిన అకస్మాత్తుగా తనిఖీలు, పరిశీలనలు రాష్ట్రంలో చాలా చోట్ల కరువైనాయని ఆయన తెలిపారు. బలమైన సంఘటన జరిగితే తప్ప బయటికి రాని భాగోతాలు కోకొల్లలుగా ఉన్నాయని, వైద్యశాఖలో బలమైన పరిరక్షణ, నిఘా బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఈ విషయంలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రజలు ఆశిస్తున్నారని నాగార్జున రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు సురెడ్డి నవీన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ లీలా భవాని, ప్రధాన కార్యదర్శి స్వప్న, నాయకులు ఉషారాణి, రవినాయక్, సునీత, శివరాణి, దుర్గ పాండే, సంగీత, మమత, లోకేష్, కళ్యాణ్, అనురాధ, అనూష పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరైన మొదటివిడత బిల్లులు.

**అకౌంట్ స్టేట్ మెంట్ ప్రతులు అందజేసిన అంబటి.**



**కేసముద్రం, జులై 29 పల్లె వెలుగు** కేసముద్రం మండలం లోని సప్పిడిగుట్ట గ్రామ పంచాయతికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడత రూ.1 లక్ష వారి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం లబ్ధిదారుల అకౌంట్ స్టేట్ మెంట్ ప్రతులను గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ కార్యదర్శి వి.వినయ్ కుమార్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 6 గురు లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను మంజూరు చేయగా 4గురు లబ్ధిదారులు బానోతు నీలా, సపావట్ కౌసల్య, బానోతు రజిత, తేజావత్ కాంతమ్మలు బేస్ మెంట్, బెడ్ నిర్మాణం పూర్తి చేయగా వారి అకౌంట్ లో మనిషికి లక్ష రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద జమ చేసినట్లు అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బద్రు నాయక్, బానోత్ వాలు, రవీందర్, లచ్చిరాం, లాలు, సుమన్ పాల్గొన్నారు.

## డీప్ ఫేక్.. తేడా గుర్తించండంటూ తెలంగాణ పోలీసుల హెచ్చరిక

సామాజిక మాధ్యమాలలో కనిపించే ప్రతి వీడియోను గుడ్డిగా ఫార్వార్డ్ చేయవద్దని తెలంగాణ పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో మార్ఫింగ్ వీడియోలు అధికంగా వైరల్ అవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

"సోషల్ మీడియాలో కనిపించే వీడియోలన్నీ వాస్తవాలు కాకపోవచ్చు. ప్రముఖుల వీడియోలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారు. కొన్ని కంపెనీలను ప్రమోట్ చేస్తున్నట్లు, పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నట్లు నమ్మిస్తారు జాగ్రత్త. ఇలాంటి వీడియోలను ఫార్వార్డ్ చేయకండి" అని 'ఎక్స్' వేదికగా పోలీసులు తెలిపారు.

# వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మలేరియా, డెంగ్యూ కేసులు వ్యాప్తి చెందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి.**

**ఫ్రైడే - డ్రై డే పక్కగా నిర్వహించాలి.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 29: వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు వైద్యాధికారులు అందిస్తున్న సేవలు, ఏ విధంగా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, డ్రగ్స్టోర్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్ను అడిగి తెలుసుకోనగా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా, పి హెచ్ ఎన్ శోభ హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఫార్మసి ఆఫీసర్ రాజమణి, స్టాఫ్ నర్స్ మునెమ్మ రజిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే.



**జిల్లాలో ఉత్తమ పి.ఎం శ్రీ స్కూల్ గా బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ ఎంపిక.**

**శిలాపలకం ఆవిష్కరణ.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు) జూలై 29 దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ పి.యం.శ్రీ. తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లాలో ఉత్తమ పి.యం.శ్రీ. స్కూల్ గా ఎంపిక కావడం వలన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థి, విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ఉందని, ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. పాఠశాల కోసం విడుదలైన నిధులను విద్యార్థులు చదువులో అతున్నత ప్రతిభ ప్రదర్శించడానికి, సృజనాత్మక పెంపొందించుకోవడానికి ఉపయోగించు కోవాలని కోరారు. పి.యం.శ్రీ. పథకంలో భాగంగా టి.జి., మోడల్ స్కూల్ కి విడులైన నిధులను పాఠశాల అవసరాలకు అత్యుత్తమంగా ఖర్చు చేసి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉండడం వల్ల విద్యాశాఖకి అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని, ఇది మనలాంటి వెనుకబడిన ప్రాంతాలలో విద్యా అభివృద్ధికి, విద్యార్థులకి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పి.యం.శ్రీ.పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరు అయిన సంగీత పరికరాలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలిసి విద్యార్థులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగారం దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి.

**విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు జూలై 29 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో బోర్ల మంజూరు అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రం లో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా, రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి కిషోర్ కుమార్ మాట్లాడుతూ




అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సంపత్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, ఎంపి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క నిర్లక్ష్యం.. ఊరు ఖాళీ చేసి వెళ్తున్న ప్రజలు



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగుజూలై 29 : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో గత సంవత్సరం తెగిపోయిన వంతెనను ఇంతవరకు నిర్మించలేని ప్రభుత్వం అని గత సంవత్సరం వచ్చిన వరదలకు కొండాయి గ్రామం నీట మునగగా, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు చినుకు పడితే ఏ వాగు పొంగుతుందోనని కొండాయి గ్రామ ప్రజలు భయభ్రాంతులతో జీవనం గడుపుతున్నారు గత ఏడాది ఆస్తి, ప్రాణ నష్టం జరిగినా మంత్రి సీతక్క ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వర్షాలు ఎక్కువ అవ్వడంతో ఇండ్లు మునుగుతున్నాయని అడవిలో కర్రలతో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న 30కి పైగా కుటుంబాలను అడవిలో ఉండకూడదని అటవీశాఖ అధికారులు పంపించడంతో, పక్క ఊరిలో ఉండేందుకు వెళితే దొడ్ల గ్రామం స్థానికులు రానివ్వకుండా వారిని అడ్డుకున్నారు పక్క ఊరు వారు రానివ్వడం లేదని, అటవీ శాఖ అధికారులు అడవిలో ఉండనివ్వడం లేదని దిక్కు తోచని స్థితిలో ఉన్నామని వాపోతున్న కొండాయి గ్రామ ప్రజలు ఎన్ని సంవత్సరాలు గడిచినా మంత్రి సీతక్క తమ గోస తీర్చడం లేదని, కేవలం ఎన్నికలప్పుడు వచ్చి ఫోటోలు దిగి వెళ్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీవివేకవర్ధనిలో ఘనంగా సి.నా.రే జయంతి వేడుకలు.



కేసముద్రం, జులై 29 పల్లె వెలుగు కసముద్రం మున్సిపాలిటి పరిధిలోని శ్రీవివేకవర్ధని హైస్కూల్ లో మంగళవారం తెలుగు కవి సి.నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర యాకాంతం గౌడ్ సినారే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అనేక కవితలు, పాటలు, వ్యాసాలు రచించి తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సినారె రచించిన విశ్వంబర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ్ పురస్కారం పొందాడన్నారు. 1970లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్ అవార్డులు కూడా అందుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ.




కేసముద్రం, జులై 29 పల్లె వెలుగు: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాదుల ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రి, మాజీ ఎంపిపి కంకల పద్మ భర్త, పూర్వ ప్రధానోపాధ్యాయులు కంకల మల్లయ్య జ్ఞాపకార్థంగా విద్యార్థులకు స్కూల్ బూట్లు, రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయురాలు టి.సునీత టై, బెల్టు, బ్యాడ్జిలను సంయుక్తంగా కేసముద్రం ఎంఇఓ కాలేరు యాదగిరి, సీనియర్ న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్, సాధుల ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సాదుల మనోజ్, ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని, చదువు చాలా గొప్పదని విద్యార్థులకు వివరించారు. సాధుల ముత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యకమంలో ఉపాద్యాయురాలు విలక్ష్మి, సి ఆర్ పి సుల్తనా, ఉపాధ్యాయుడు డాక్టర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎస్ విధాన రద్దు పై ప్రభుత్వ హామీ అమలు ఎప్పుడు?

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలాస్టి రమేష్.**



కేసముద్రం, జులై 29 పల్లె వెలుగు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఇనుగుర్తి మండల శాఖ కార్యకర్తల సమావేశము స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ ఇనుగుర్తి పాఠశాలలో మంగళవారం మండల శాఖ అధ్యక్షులు సుక్క ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు బాలాస్టి రమేష్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగ ఉపాధ్యాయులకు మరణ శాసనముగా మారిందని, ఉద్యోగి మరణిస్తే తప్ప వారి కుటుంబానికి పెన్షన్ గ్రాట్యుటీ లభించే పరిస్థితి లేదని, ఇలాంటి విధానము సహేతుకం కాదని, ప్రస్తుతం పరిపాలిస్తున్న ప్రభుత్వము ఎన్నికల హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు ఆ విషయంపై మాట్లాడకపోవడం దురదృష్టకరం అన్నారు. సిపిఎస్ రద్దు విధాన విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది మీ పరిధిలో ఉంది మా పరిధిలో కాదని ఒకరి మీద ఒకరు ఆరోపణ చేసుకుంటూ తాత్సారం చేస్తున్నారని ఈ విధానము ఉద్యోగ ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వము పిఎఫ్ ఆర్డీఏ చట్టాన్ని(పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ యాక్ట్, సెప్టెంబర్ 19, 2013) రద్దు చేయకుండా సిపిఎస్ విధానానికి బదులు యుపిఎస్(యూనిఫైడ్ పెన్షన్ స్కీం) విధానం అని కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఎస్, యుపిఎస్ విధానము ఓల్డ్ పెన్షన్ స్కీమ్ కు ప్రత్యామ్నాయం కాదని అందుకే వాటి స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ టెక్నాలజీ మేనేజర్( బీటీఎం) పోస్టు భర్తీ

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్**



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 29 : ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం పరిధిలో ఏర్పడిన బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ బీటీఎం పోస్టుని భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు అర్హతలు ఎం.ఎస్.సి అగ్రికల్చర్ కలిగి ఉండి ఇతర శాఖల్లో 2 రెండు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించిన ధ్రువీకరణ పత్రం లేదా బిఎస్సి అగ్రికల్చర్ కలిగిన అభ్యర్థులు 5 సంవత్సరాలు ఇతర శాఖలో విధులు నిర్వర్తించిన సామర్థ్యం కలిగిన ధ్రువీకరణ పత్రం జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని తెలుపుతూ స్థానికులకే అనగా ఈ జిల్లాలోని అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ జిల్లాలోని బీఎస్సీ అగ్రికల్చర్, ఎం.ఎస్.సి అగ్రికల్చర్ విద్యా అర్హతలు కలిగిన అభ్యర్థులు తేదీ. 4-8-2025 లోగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో తమ తమ దరఖాస్తులు బీటీఎం పోస్ట్ ఏటూరు నాగారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## సి.ఎస్.సి. హెల్త్ కేర్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశాలు

**జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూలై 29 : ములుగు జిల్లాలోని సి.ఎస్.సి. హెల్త్ కేర్ కార్యాలయంలో ఉద్యోగావసరాలు ఉన్నట్టు జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి తెలియజేశారు. ఈ క్రమంలో, దిగువ పేర్కొన్న కంపెనీలో ఉద్యోగావకాశాలు ఉన్నందున, అవసరమైన విద్యార్హతలు, నెలసరి జీతభత్యాలు, ఉద్యోగం చేసే ప్రదేశానికి సంబంధించిన వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి: క్ర.సం. కంపెనీ పేరు ఖాళీల వివరాలు ఖాళీలు అర్హతలు జెండర్ వయోపరిమితి నెలసరి జీతభత్యం ఉద్యోగ స్థలం 1 సి ఎస్ సి హెల్త్ కేర్ ( %ఆ%) ఫ్లెబోటమిస్ట్ ( %ఆఆ%) నర్సులు (%ఆఆఆ%) పారామెడికల్ సిబ్బంది 50 (1). ఎం ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) (2). డి ఎం ఎల్ టి (డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) ( 3) బి. ఎస్సీ ( ఎం ఎల్ టి ) (4). ఎం పి హెచ్ డబ్ల్యు (మల్టీపర్పస్ హెల్త్ వర్కర్) (5). జి ఎన్ ఎం (జనరల్ నర్సింగ్ %ఆ% మిడ్‌వైఫరీ) ( 6). %డి.ఎస్.% నర్సింగ్ పురుషులు / మహిళలు లేదు ( ఎన్ ఎ ) రూ. 12,500/- నుంచి రూ. 20,000/- వరకు ములుగు జిల్లా అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డ్, విద్యార్హత ధృవపత్రాలు.

పై వివరాల ప్రకారం, ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువకులు మరియు యువతులకు ఈ కంపెనీల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించబడుతున్నాయని తెలియజేస్తున్నారు. కావున, అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో 02.08.2025 ఉదయం 11 గంటలకు ములుగు సంక్షేమ భవనంలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవలనిసిందిగా జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి తుల రవి కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com